


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 16-12-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 83 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అన్నదాతలకే అధిక ప్రాధాన్యత

### 9.48 లక్షల మంది రైతులకు రూ.1,252 కోట్ల బీమా పరిహారం



అమరావతి: ప్రభుత్వం అన్నదాతను ఆదుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తోంది. వైఎస్సార్ పంట బీమాతో రైతాంగానికి భరోసా కల్పిస్తోంది. వాతావరణ పరిస్థితులతో సక్రమంగా దిగుబడి పొందలేని రైతులకు పరిహారం చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీమా సొమ్మును ఆయా కర్షకుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2019 సీజన్‌లో పంట నష్టపోయిన 9.48 లక్షల మంది రైతులకు దాదాపు రూ.1,252 కోట్ల బీమా పరిహారం దక్కనుంది. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కంప్యూటర్ బటన్‌నొక్కి నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమచేశారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ... 'వైఎస్సార్ పంటల బీమా పథకంతో మరో అడుగు ముందుకు వేశాం. గతంలో పంటల బీమా పథకంలో చేరేందుకు రైతులు నిరాకరించేవారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల ప్రీమియం కూడా.. ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయం తీసుకున్నాం. 2019లో పంట నష్టపోయిన 9.48 లక్షల మంది రైతులకు.. రూ.1252 కోట్ల బీమా సొమ్మును అందిస్తున్నాం. ఇన్సూరెన్స్ ప్రీమియం రైతులకు గుదిబండ కాకూడదు. పంట నష్టం జరిగితే బీమా వస్తుందన్న నమ్మకం రైతుల్లో కలగాలి. ఎన్నికల్లో ఇచ్చిన

తరువాయి 2లో..

## రైతులను విపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి

### అన్నదాతల ఆందోళనపై స్పందించిన మోదీ



భుజ్: నూతన వ్యవసాయ చట్టాలపై రైతులు ఉద్యమం చేస్తున్న వేళ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి సాగు సంస్కరణలను సమర్థించారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పిన ప్రధాని.. ప్రతిపక్షాలు అన్నదాతలను తప్పుదోవ పట్టిస్తున్నాయని దుయ్యబట్టారు. గుజరాత్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. కచ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతు ఆందోళన, సాగు సంస్కరణలపై స్పందించారు.

'దిల్లీ చుట్టుపక్కల ఆందోళన చేస్తున్న రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. కొత్త చట్టాలు అమలైతే మీ భూములను లాక్కుంటారని అన్నదాతలను భయపెడుతున్నారు. ఇదంతా పత్రిపక్షాల కుట్రలో భాగమే. నేను మిమ్మల్ని అడిగేది ఒక్కటే.. పాలు అమ్ముతున్నారని డైరీ యజమాని మీ పశువులను తీసుకెళ్తారా? ప్రతిపక్షాలు తమ హయాంలో ఈ సాగు సంస్కరణలకు అనుకూలంగానే ఉన్నారు. కానీ ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేకపోయాయి. ఇప్పుడు మా ప్రభుత్వం ఈ సంస్కరణలు తీసుకొస్తే వారు(విపక్షాలు) అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు' అని ప్రతిపక్షాలపై ప్రధాని మండిపడ్డారు.

గతంలో విపక్షాలు కోరిన అంశాలనే చట్టాలుగా తీసుకొచ్చామని, రైతు సంఘాలు కూడా ఈ సంస్కరణలు తీసుకురావాలని కోరాయని మోదీ వెల్లడించారు. రైతుల సందేహాలు తీర్చేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి

తరువాయి 2లో..

## అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించిన సీఎం జగన్



అమరావతి: స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్, ఆంధ్ర రాష్ట్ర సాధనలో అమరుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. మంగళవారం

తరువాయి 2లో..

## ఫిబ్రవరిలో స్థానిక ఎన్నికలు సాధ్యం కాదు..

### హైకోర్టులో అడిషనల్ అఫిడవిట్ దాఖలు చేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి: స్థానిక ఎన్నికలపై హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ప్రజలకు కరోనా వ్యాక్సిన్ వేయాల్సి ఉన్నందున స్థానిక ఎన్నికలు నిర్వహించలేమని అడిషనల్ అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం పేర్కొంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఎస్ఈసీ నిర్ణయం తీసుకోగా, ఆ సమయంలో కోవిడ్ వ్యాక్సిన్ వేయనున్నామని.. పోలీసులు, సిబ్బందిని కేటాయించలేమని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దీనిపై కౌంటర్ దాఖలు చేస్తామని ఎస్ఈసీ పేర్కొంది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి హైకోర్టు వాయిదా వేసింది. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దని హైకోర్టులో ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఎస్ఈసీ నిర్ణయం సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధమని, కరోనా సమయంలో ప్రజారోగ్యం ప్రభుత్వ కర్తవ్యమని కూడా ఏపీ ప్రభుత్వం.. హైకోర్టుకు వాదనలు వినిపించింది. గతంలో కరోనా అంటూ ఎన్నికలు వాయిదా వేసి.. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తామనడంపై పిటిషన్‌లో ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం విధితమే.

## ఏపీ పోలీస్‌కు జాతీయ పురస్కారం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖకు జాతీయస్థాయి పురస్కారం దక్కింది. ఇంటర్ అపెరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం(ఐసీజేఎస్) అమలు, వినియోగంలో ఏపీ పోలీస్‌శాఖ మంచి పనితీరు కనబరిచి రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఐసీజేఎస్‌కు

తరువాయి 2లో..

## ప్రతిపక్షాల విమర్శలు సబబు కాదు..

### మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రకాశం జిల్లా: ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్‌ను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ కేటగిరీలలో కొన్ని స్థానాలు బ్లాక్ చేయడం గతం నుంచి వస్తున్న విధానమేనని.. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన వివరించారు."కేటగిరీ 4లో కూడా కొన్ని స్థానాలు బ్లాక్ చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలలో బదిలీలకు 48 వేల 897 ఖాళీలను గుర్తించాం. వెబ్ కౌన్సిలింగ్‌లో సర్వర్ల సమస్యను దృష్టిలో ఉంచుకుని రేపటి వరకూ ఆప్షన్ల నమోదుకు గడువు ఇచ్చాం. బదిలీలకు సంబంధించి పూర్తి వివరాలు

తరువాయి 2లో..

## ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా అరూప్ గోస్వామి



అమరావతి : ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా అరూప్ గోస్వామి - ప్రస్తుతం సిక్కిం హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న గోస్వామి - ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ మహేశ్వరి సిక్కిం హైకోర్టుకు బదిలీ - తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా హిమా కోహ్లీ నియామకం - తెలంగాణ హైకోర్టు సీజే చౌహన్ ఉత్తరాఖండ్‌కు బదిలీ - ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న హిమా కోహ్లీకి పదోన్నతి




## రాష్ట్రంలో 30 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం

### జిల్లాలో 1 లక్షా 16 వేల పట్టాలు,26 వేల టిడ్కో గృహాలు, 52 వేల హౌసింగు మంజూరు

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో 30 లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం కలక్టరు కార్యాలయ సమావేశమందిరంలో పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 25 తేదీన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. జనవరి 7 వ తేదీ వరకుఈ కార్యక్రమం జరుగుతుందని, జిల్లాలో ఏర్పాటుచేసిన 900 లేఅవుట్ లలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం లే అవుట్ల వద్దనే జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి 70 గజాల స్థలం యివ్వబడుతుందని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో దాని విలువ 20 లక్షల రూపాయలు వరకు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేసిన అన్ని సంక్షేమ పథకాల కంటే ఈ పథకం ఎంతో విలువైనదని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు ద్వారా భారతదేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గుర్తించబడ్డారని తెలిపారు. లబ్దిదారులు ఎంపికలో పార్టీలు, కులాల, మతాలకు తావివ్వకుండా, పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్రంలో అన్ని ఇళ్లు లేని కుటుంబం ఉండకూడదన్న ముఖ్యమంత్రి లక్ష్యం మేరకు నవరత్న పథకాలలో భాగంగా ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్వర్గీయ పొట్టిశ్రీరాములు వర్దంతి సంధర్బంగా ఆయన పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంగళవారం ఉదయం మంత్రి ఇళ్ల పట్టాల పంపిణీకార్యక్రమం పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ పథకాల కంటే ఇంటి స్థల పంపిణీ పథకం లబ్దిదారునికి జీవితాంతం ఉండిపోతుందని అన్నారు. ఎక్కడయినా స్థల సమస్య ఏర్పడితే భూమి కొని ఇంటిస్థలం యివ్వాలన్నారు. డిశంబరు 25న ప్రారంభిస్తున్న ఈ పథకం ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయిలో ప్రారంభిస్తారని, జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యుల ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తారని తెలిపారు. డిశంబరు 25 నుండి జనవరి 7వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో ప్రతి లేఅవుట్ వద్ద లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, లబ్దిదారుల జాబితా సచివాలయాల వద్ద ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాల అమలులో విశాఖపట్నం జిల్లాకు మంచిపేరు ఉందని దానిని నిలబెట్టుకొనే విధంగా కార్యక్రమం రూపకల్పలన చేయాలన్నారు. సాంకేతిక సమస్యల వలన ఎవరికైనా ఇంటి స్థలంరాకపోతే వెంటనే

తరువాయి 2లో..

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించమంటే అక్రమంగా అరెస్టు చేస్తారా

## ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కార్యాలయం ముట్టడిస్తున్న ఏఐటీయూసీ నాయకులు




విజయవాడ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కార్యాలయం ను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంగళవారం విజయవాడ లో ని హనుమాన్ పేట లో వున్న సిపిఐ ఆఫీస్ నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కార్యాలయం ముట్టడికి ర్యాలీ గా బయలుదేరిన ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ )రాష్ట్ర అధ్యక్షుడు పడాల రమణ. కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి.రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఉమ్మర్ వల్లి.టీ .తాతయ్య శ్రీరాములు. ఏఐటీయూసీ నాయకులు వియ్యయపు నాగేశ్వరరావు, కడప జిల్లా నాయకులు గాలి చంద్ర. ఖాజా వల్లి. జి.శ్రీనువాసులు. కర్నూలు జిల్లా నాయకులు రమేష్.రఘురాం మూర్తి. మహిళ నాయకురాలు పీ .వాణి లను అక్రమంగా అరెస్టు చేస్తున్న దృశ్యం నిర్మాణ కార్మిక సంఘాల రాష్ట్ర పిలుపుమేరకు చేయ తలపెట్టిన సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిని భగ్నం చేస్తూ,అక్రమంగా అరెస్టు చేసి విజయవాడ లో ని 3 టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ ) రాష్ట్ర అధ్యక్షుడు పడాల రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా అడుగులు వేస్తుందని, వైయస్ ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాన్ని వారి తనయుడు ప్రస్తుత సీఎం జగన్ మోహన్ రెడ్డి , మెరుగైన పథకాలు అందించాలని, ఇసుక కొరత మరియు కరోనా కారణంగా ఉపాధి కోల్పోయిన కార్మికులకు పది వేలు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించాలని , మంజూరైన క్లెమ్స్ కి నిధులు విడుదల చేయుట పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కరించాలి అని ,రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 17 ద్వారా పవర్ ఫైనాన్స్ కు మళ్లించిన 450 కోట్ల ను తిరిగి బోర్డు నందు జమ చేయాలని , బి. ఓ. సి. నిధులు మొత్తం తిరిగి బోర్డు నందు చెల్లించాలి అని, ఇసుక కృత్రిమ కొరతను, అధిక ధరలను నియంత్రించి ,నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలి అనే ప్రధాన డిమాండ్స్ తో, తలపెట్టిన చలో ముఖ్యమంత్రి కార్యాలయం చేపట్టడం జరిగింది అన్నారు. ఈ అక్రమ అరెస్టు లను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు, ఇప్పటికైనా సీఎం జగన్ మోహన్ రెడ్డి గత 18 మాసములు గా పెండింగ్లో లో ఉన్న క్లెమ్ లకు నిధులు విడుదల చేసి ఇసుక ఉచితంగా లబ్ధిదారులకు అందించాలని, 450 కోట్ల రూపాయలను తిరిగి బోర్డ్ నుండి జమ చేయ్యాలని, ప్రతి కార్మికులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం( ఏఐటీయూసీ ) కడప జిల్లా అధ్యక్షుడు టోపీ వల్లి, ఆంజనేయులు, బాలాజీ, శివయ్య, నాగభూషణం, వెంకప్ప, మల్లేశ్వర, జయరాం, రవిబాబు, రమణ,రామంజినెయ్యులు, ధస్తగిరి, సంజీవ, దేవా,అల్లాబకాష్, రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయ, దిశా చట్టాలు మహిళలను ఆదుకోలేకపోతున్నాయి

## - విశాఖ నగర మహిళా కాంగ్రెస్ వింగ్ ఆవేదన



విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిర్భయ చట్టం,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశా చట్టాలు మహిళలను ఏమాత్రం ఆదుకోలేకపోతున్నాయని విశాఖ మహిళావింగ్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు.మంగళవారం విశాఖ నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చట్టాల్లోని లోపాలను, లొసుగులను అడ్డుపెట్టుకొని నేరస్తులను కాపాడే న్యాయవాదులు ఉన్నంత కాలం తప్పుచేసే వారు భయపడరాణి అభిప్రాయపడ్డారు. నేరం చేసినవారిని కాపాడే న్యాయవాదులకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా చట్టాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని మహిళావింగ్ సభ్యులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఏ నారాయణరావు మాట్లాడుతూ పరాయి ఆడదాన్ని అభ్యంతరకరంగా చూసే వాళ్లకు కఠినంగా శిక్షించే చట్టాలు రూపొందిస్తేనే ఆడవాళ్లపై అకృత్యాలు తగ్గుతాయన్నారు.అలాగే సినిమా, టీవీ సీరియల్లో కూడా ఆడదాన్ని గౌరవించే విధంగా ప్రసారం చెయ్యాలని నారాయణరావు కోరారు.

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ చిన్నతనం నుంచి మహిళలను తల్లిగా,అక్కగా గౌరవించే విధంగా తల్లిదండ్రులు పెంచాలని.పాఠశాలలో కూడా ఆడువారిని గౌరవించాలని చిన్నతనం నుంచే శిక్షణ ఇవ్వాలని కోరారు.సెల్ ఫోన్ ప్రభావం వల్ల కూడా ప్రస్తుత యువత చాల దారుణంగా ప్రవర్తిస్తున్నారన్నారు.ప్రభుత్వాల బాధ్యత ఎంతవుందో కుటుంబ సభ్యుల బాధ్యత కూడా అంటే ఉంటుందని,రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రవేశపెట్టిన దిశా చట్టాన్ని మరింత పటిష్టంగా చేసి అమలు చేస్తే నేరం చెయ్యడానికి భయపడతారని సంకు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులునగర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శోభానాయుడు,నూనెల పోలరావు,శేషం శ్రీనివాసరావు, కే.త్రినాధరావు, మహిళావింగ్ సభ్యులు లలితకుమారి, పద్మ, రావణమ్మ, ఫాతిమా, చంటి,ఎమ్.మణి, పీ.మణి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఇళ్ళపట్టాలతో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



గాజువాక: దిబ్బపాలెం ఆర్ హెచ్ కాలనీ లేఅవుట్ నకు సంబంధించి నకిలీ ఇంటి పట్టాలు తయారు చేస్తు,ఇతరులకు అమ్ముతున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని పెదగంట్యాడ మండలం తహాశీల్దార్ రామలక్ష్మి కి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ ని కలిసి సమస్య ను వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గంగవరం పోర్టు నిర్మాణంలో భాగంగా గతంలో దిబ్బపాలెం గ్రామస్తులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరిగిందని అయితే మిగిలి ఉన్న భూమిని పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న కొంత మంది సుమారు 10 నుండి 12 నకిలీ ఇళ్ల పట్టాలు సృష్టించి ఇతరు లకు అమ్మడం జరిగిందన్నారు. అయితే కొన్న వారిని అడగగా మాకు నోల్ల తాతారావు (తండ్రి) నరసింహులు ప్లాట్ నెంబర్ 640 ఆసామీ ద్వారా మాకు అమ్మబడ్డాయని తెలపడంతో ఎమ్మార్వో ఆఫీసు నందు అప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదు లో భాగంగా సంబంధిత అధికారులు వాటిని పరిశీలన చేసి ప్రభుత్వ భూమని గుర్తించి నోటీస్ బోర్డ్ కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పటి నుండి ఎవరు ఈ స్థలంలోకి రాలేదు. కానీ ఇటీవలే మళ్లీ ఇంటి నిర్మాణాలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వీటి ప్లాట్ నెంబర్ లు 952.919.751. 948.951. 931.761.930.552.554. ప్రభుత్వ నిధులతో నిర్మించిన జె ఎన్ ఆర్ ఎం ద్వారా ప్రభుత్వ ఇంటి స్థలం, ఇల్లు ప్లాట్ నెంబర్ 164, ఇదికాక ఆక్రమణలో ఉన్న ప్రభుత్వం ఇంటి స్థలం ఫ్లాట్ నెంబర్ 73తో పాటు సుమారు 70 స్థలాలు పైబడి ఉన్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతూ తహాశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.పోలరాజు, ఓలేటి నూకరాజు, కదిరి శ్రీనివాసరావు, టీ. పోలారాజు, కే తాతారావు, చిన్నారావు, కే రాజు, కే తాతారావు, కే గుర్నాథరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతిలో భూముల రీ సర్వే చేపడుతున్నాం



గొలుగొండ : రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆధునిక పద్ధతుల్లో భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు గొలుగొండ తహాశీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం గొలుగొండ మండలం పోలవరం గ్రామంలో భూముల సర్వేపై ఆయన రైతుసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా రీ సర్వే చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు పంచాయతీల వారీగా గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి టీడీపీకి లేదు

## - గాజువాక వైసీపీ మహిళ విభాగం



గాజువాక : రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి టిడిపికి లేదని గాజువాక వైకాపా మహిళా విభాగం నేతలు ధ్వజ మెత్తారు. గాజువాక వైసిపి కార్యాలయంలో మహిళా నాయకురాలు గంగులూరి రోజా రాణి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విభాగం ముఖ్య నేతల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ విశాఖ టిడిపి మహిళా అధ్య క్షురాలు అనంతలక్ష్మి జగ న్మోహన్ రెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువ శ్రీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో మహిళలకు పూర్తి రక్షణ ఏర్పడిందని అది తెదేపా మహిళలు తెలుసు కోవాలని అన్నారు. టిడిపి నాయకులు జగన్ ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని 68 వ వార్డు వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ అభ్యర్థి గుడివాడ అనూష హెచ్చరించారు. అభివృద్ధి, సంక్షేమం, మహిళా రక్షణ, వైకాపా తోనే సాధ్యమన్నారు. తెదేపా లోని పై నాయకుల మెప్పుకోసం జగన్ పై నోరూపారేసుకుంటే తగిన బుద్ధి చెప్పేందుకు వెనకాడమని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలకల కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి, మహిళా అధ్యక్షురాలు గొంతిన వెంకటలక్ష్మి ,శాంతి కుమారి, సత్యవతి , కుమారి ,నిషాబేగం, కల్పన, మీరా, ముంతాజ్ బేగం, కొండపల్లి లక్ష్మీ ,పద్మ, శాంతి కుమారి, నిషాబేగం , సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అన్నదాతలకే అధిక ప్రాధాన్యత

హామీ మేరకు ఉచిత పంటల బీమాను అందిస్తున్నాం.

గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు రైతు కూడా ప్రీమియం చెల్లించాల్సి ఉండేది. కానీ బీమా సొమ్ము ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి.. ఇప్పుడు ఆ పరిస్థితులను పూర్తిగా మార్చాం. రాష్ట్ర ప్రభుత్వమే రైతుల తరుపున బీమా ప్రీమియం చెల్లిస్తున్నాం. గతంలో 20 లక్షల మంది రైతులకు మాత్రమే ఇన్సూరెన్స్ పరిధిలో ఉంటే.. ఇప్పుడు 57 లక్షల మంది రైతులు పంటల బీమా పథకంలో నమోదయ్యారు. కోటి 14 లక్షల ఎకరాలను బీమా పరిధిలోకి తీసుకొచ్చాం. గ్రామ సచివాలయాలతో ఆర్బీకేలను అనుసంధానం చేశాం. గ్రామంలోని ప్రతి ఎకరా ఈ-క్రాపింగ్‌లో నమోదవుతోంది' అని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

**రాష్ట్రంలో ఇదే తొలిసారి..**

గతంలో చంద్రబాబు సర్కార్ ఎప్పుడూ పంటలు కోల్పోయిన రైతులకు సకాలంలో బీమా సొమ్ము చెల్లించలేదు. పైగా రైతులపై ప్రీమియం పేరుతో వందల కోట్ల రూపాయల భారం మోపింది. దీంతో రైతులు బీమా సౌకర్యం పొందలేకపోయారు. రైతన్నల బాధకు చలించిపోయిన సీఎం వైఎస్ జగన్ దేశంలో ఎక్కడా లేని విధంగా వారిపై పైసా కూడా ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వమే పూర్తి ఖర్చు భరించేలా నిర్ణయం తీసుకున్నారు. రైతుల తరపున బీమా సొమ్మును ప్రభుత్వమే చెల్లిస్తూ ఉచిత పంటల బీమా అమలు చేస్తున్నారు. 2019 సీజన్‌లో పంట నష్టానికి ఏడాది తిరగకముందే బీమా పరిహారాన్ని రైతుల ఖాతాలకు జమ చేయడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

**పారదర్శకతకు పెద్దపీట**

ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామంలో సాగు చేసిన పంటల వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేసి బీమా సౌకర్యం కల్పిస్తోంది. అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయినప్పుడు ఆ నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించే ఏర్పాటు చేసింది. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ.. రైతులు స్వయంగా పరిశీలించుకునేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్ వివరాలతో సహా లబ్ధిదారుల జాబితాలను ప్రదర్శించారు. 2019-20లో 49.81 లక్షల మంది రైతులకు చెందిన 45.96 లక్షల హెక్టార్లకు పంటల బీమాను వర్తింప చేసింది. ఇందుకోసం రైతులు చెల్లించాల్సిన రూ.468 కోట్ల ప్రీమియంను కూడా ప్రభుత్వమే భరిస్తూ మొత్తం రూ.971.23 కోట్లు చెల్లించింది.

# ఏపీ పోలీస్‌కు జాతీయ పురస్కారం

సంబంధించి కేంద్ర ప్రభుత్వం మంగళవారం అవార్డులను ప్రకటించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ విధానంలో డీజీపీ గౌతం సవాంగ్ అవార్డును అందుకున్నారు. ఏపీ పోలీస్ శాఖకు ప్రతిష్ఠాత్మకమైన జాతీయ పురస్కారం దక్కడంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి, హోంమంత్రి మేకతోటి సుచరిత హర్షం వ్యక్తం చేశారు. కాగా ఐసీజేఎస్ అమలు, వినియోగంలో మహారాష్ట్ర మొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.

# ప్రతిపక్షాల విమర్శలు సబబు కాదు..

ట్రాన్స్ ఫర్ పోర్టల్‌లో ఉంచాం. బ్లాక్ చేసిన స్థానాలను డీఎస్సీ నియామకాల సమయంలో భర్తీ చేస్తాం. అప్పుడు మళ్లీ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని" మంత్రి పేర్కొన్నారు. బదిలీల ప్రక్రియ పై ఉపాధ్యాయ సంఘాలు, అధికారులతో పూర్తిగా చర్చించామని, వాస్తవాలు తెలుసుకోకుండా ప్రతిపక్షాలు మాట్లాడటం సబబు కాదని మంత్రి సురేష్ హితవు పలికారు.

**అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించిన సీఎం జగన్**

ఉదయం సీఎం క్యాంపు కార్యాలయంలో ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఏపీ అగ్రి మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 30 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం

సరిచేసి అర్హతగలిగిన ప్రతి ఒక్కరిని లబ్దిదారుల జాబితాలో చేర్చాలన్నారు. పథకం అమలులో పారదర్శకత పాటించాలని, ఎటువంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. లేఅవుట్ లలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, కరెంటు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి, నివాసయోగ్యంగా మార్చాలన్నారు. లేఅవుట్ లను నివాసయోగ్యమైన ప్రాంతాలలో మాత్రమే ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్ వివరాలు తెలుపుతూ జిల్లాలో ఇంటి స్థలం పంపిణీ కొరకు సుమారు 900 లేఅవుట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత పంపిణీ కార్యక్రమంలో గ్రామీణ జిల్లాకు సంబంధించి 1,16,357 పట్టాలు, 26438 టిడ్కో గృహాలు మరియు వి.ఎం .ఆర్.డి.ఎ. పరిధిలో 50 వేల గృహాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. జి.వి.యం.సి. పరిధిలో లేండ్ పూలింగు స్కీంలో కోర్టు కేసులు మూలముగా పట్టాల పంపిణీ బదులు ఇంటి స్థల మంజూరు పత్రాన్ని అందించనున్నట్లు తెలిపారు. కోర్టు కేసులు పరిష్కారమైన పిదప ఇంటిస్థలం కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఇంటి స్థలానికి కావలసిన భూమి సేకరణ పూర్తయిందని, యిబ్బందులు ఉన్నచోట 20 తేదీకల్లా పరిష్కరిస్తామని లేకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, తహాశీల్దార్లతో సమావేశం నిర్వహించి వారికి మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. శాసన సభ్యులు అదీప్ రాజు, తిప్పల నాగిరెడ్డి, కరణం దర్మశ్రీ, కన్నబాబురాజు, గుడివాడ అమర్ నాథ్, వాసుపల్లి గణేష్ కుమార్ వారి నియోజక వర్గంలో లబ్దిదారులు ఎంపికలో సమస్యలను అధికారులకు వివరించి పరిష్కరించ వలసినదిగా కోరారు.

ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం .వేణుగోపాలరెడ్డి, జి.వి.ఎం .సి. కమీషనరు జి.సృజన, ఐ.టి.డి.ఎ. పిఒ వెంకటేశ్వర్లు, నర్సీపట్నం సబ్ కలక్టరు ఎన్. మౌర్య, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, హౌసింగు ఇఇ శ్రీనివాసరావు, డి.ఆర్.ఒ. ఎ.ప్రసాదు, పరిపాలనాధికారి రామ్మోహనరావు పాల్గొన్నారు.

**రైతులను విపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి**

ఉందని, వారి సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని మోదీ హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా మోదీ పలు వర్గాలకు చెందిన ప్రజలను కలిసి వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. గుజరాత్‌కు చెందిన రైతులతో సాగు చట్టాలపై చర్చించారు.

నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్‌తో హస్తిన సరిహద్దుల్లో గత కొన్ని రోజులుగా రైతులు ఆందోళన సాగిస్తున్న విషయం తెలిసిందే. ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా వేలాది మంది రైతులు సరిహద్దుల్లో బైఠాయించారు. కొత్త చట్టాలను రద్దు చేసేదాకా తమ ఆందోళన విరమించబోమని స్పష్టం చేస్తున్నారు. మరోవైపు రైతులతో మరోసారి చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్త చట్టాలను అన్నదాతలు అర్థం చేసుకోవాలని, సమస్యలుంటే అందుకు అనుగుణంగా సూచనలు చేయాలని పలువురు కేంద్ర మంత్రులు విజ్ఞప్తి చేశారు.

# రైతుల ఖాతాల్లో వైయస్సార్ ఉచిత పంటల బీమా జమా

దేవరాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ పంటల బీమా సొమ్మును రైతుల ఖాతాల్లో నేరుగా వేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఆన్లైన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు వీక్షించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఎం. వి. ఎస్ చలం మాట్లాడుతూ మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో పంట కోత ప్రయోగం ద్వారా వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద 226 ఎకరాలకు సుమారు 10 లక్షల 372 వేల రూపాయలు రైతులకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది సత్య రావు తదితరులు పాల్గొన్నారు.


# బోడికొండకు గ్రానైట్ అనుమతులు రద్దు చేయాలి

దేవరాపల్లి : మండలంలోని వాలబు పంచాయతీ శివారు బోడికొండకు అధికారులు ఇచ్చిన గ్రానైట్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తాసిల్దార్ జె. రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న, చీడికాడ, మాడుగుల మండల కార్యదర్శులు రొంగలి దేముడు నాయుడు, ఈ. నరసింహ మూర్తి మాట్లాడుతూ బోడి కొండకు గ్రానైట్ తవ్వకాలు చేపడితే దిగువన ఉన్న గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుంది అన్నారు.

అంతేకాకుండా కోనాం జలాశయానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దీంతో పాటు విలువైన పంట భూములు నాశనం అవుతాయన్నారు. తక్షణమే అధికారులు స్పందించి అనుమతులు రద్దు చేయాలని కోరారు.

# 71వ వార్డు బీజేపి నూతన అధ్యక్షురాలుగా పుష్పలత



గాజువాక : నియోజకవర్గం జీవీఎంసీ 71వ వార్డు నూతన అధ్యక్షురాలు గా ప్రముఖ యోగా గురువు జంపన పుష్పలత నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా బీజేపీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, గాజువాక నియోజకవర్గ భాజపా కన్వీనర్ డా.కరణంరెడ్డి నరసింగ రావు ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా రవీంద్ర మాట్లా డుతూ నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పతకాలను ప్రజల్లోకి తీసుకొని వెల్లాలని చెప్పారు. పార్టీ బలోపేతానికి విశేష కృషిచేస్తున్న కే.ఎన్.ఆర్ ని ఆదర్శంగా తీసుకొని 71వ వార్డు లో అన్ని కమిటీలను పూర్తి చేసి, రాబోయే ఎన్నికలలో బీజేపి జనసేన ఉమ్మడి అభ్యర్ది ని గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ గూటూరు శంకరరావు,72వ వార్డు కార్పొరేటర్ అభ్యర్ధి సిరసపల్లి నూకరాజు, మహిళా మోర్చా నాయకురాలు జిలకర్ర భువనేశ్వరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో

# జిల్లా పదాధికారుల సమావేశం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖపట్నం మాజీ ఎంపీ డా.కంభంపాటి హరిబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా డా.కంభంపాటి హరి బాబు మాట్లాడుతూ ఇటీవల దుబ్బాక ఉప ఎన్నికలలో మరియు జిహెచ్ఎంసీ ఎన్నిక లలో బీజేపీ సాధించిన విజయాన్ని గురించి తెలు పుతూ త్వరలో జరుగనున్న జివియంసి ఎన్నికలలో అవలంభించాల్సిన భవిష్యత్ కార్యాచరణను కార్య కర్తలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పీవీఎన్. మాధవ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. సుహాసిని ఆనంద, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, విజయా నంద రెడ్డి, జగపతి రాజా బహదూర్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

### సర్వ మానవాళి సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ...

# వివేకానంద సంస్థలో.. భక్తిశ్రద్ధలతో.. 'గాయత్రి హెూమం'




విశాఖపట్నం : సర్వ మానవాళి సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ.. విశాఖ వన్టౌన్లో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలు.. భక్తిశ్రద్ధలతో.. 'గాయత్రి హెూమం' నిర్వహిం చారు. సంస్థ మహిళా సభ్యులు హెూమంలో పాల్గొని సర్వ మాన వాళిని చల్లగా చూడాలని వేడుకున్నారు.

పూర్ణా హూతి సమర్పించి.. భక్తిశ్రద్ధలతో హెూమాన్ని ముగించారు.

ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మాట్లా డుతూ పవిత్ర కార్తీక, మార్గశిర మాసాల్లో.. ఆ శివపార్వతుల చల్లని చూపు మానవాళిపై ఉంటుందని అన్నారు. ప్రతీ ఒక్కరు సుఖశాంతులతో ఉండాలనే ఆకాంక్షతోనే ఈ హెూమం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం నిరుపమానం

### నివాళులు అర్పించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి



ఆంధ్రాయూనివర్శిటీ : రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శప్రాయమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ పరిపాలనా భవనంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం నిరు పమానమన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఐపిఇ చెయిర్ ప్రొఫెసర్ హనుమంతు పురుషోత్తం, ఆకడమిక్డీన్ ఆచార్య కె.వెంకట రావు, డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరనాథ్, వర్సిటీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పోస్కో కు చెందకుండా చూడాలి

### -టిఎన్టియుసి



గాజువాక: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పోస్కో సంస్థ కు అప్పగించారాదని, విశాఖ సిటీ నుంచి అనకాపల్లి వరకు మెట్రో రైలును పొడిగించాలని, అగనంపూడి టోల్ గేట్ ను ఎత్తి వేయాలని కోరుతూ విశాఖ పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు టి.యన్.టి.యు.సి నాయకులు విల్లా రామ్మోహనరాకుమార్, బలిరెడ్డి సత్యనారాయణ, పంచదార్ల ఉగ్రహంలు వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం నగరంలోని తెదేపా కార్యాలయంలో పల్లా ను కలిసి గాజువాక, ఉక్కు కర్మాగారంలో ని సమస్య లపై చర్చించారు. సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అగనంపూడి టోల్ గేట్ పై పొరాటం చేసి హైకోర్టు ద్వారా నిలుపుదల చేయడం జరిగిందని మళ్లీ సుప్రీంకోర్టు ద్వారా స్టే తిసుకొని వచ్చి తిరిగి ప్రారంభించిన వైయస్ ఆర్ సి పి ప్రజాప్రతినిధులు సుప్రీంకోర్టు లో న్యాయవాది ని ఏర్పాటు చేయలేదు సరికదా జివిఎంసి కమిషనర్ ద్వారా వకాలత్ కూడా వేయించ లేక పోయారని ఎద్దేవాచేశారు.

విశాఖ ఉక్కు పరిశ్రమ రక్షించేం దుకు టిడిపి అన్ని విధాలుగా చర్యలు తీయకుంటున్నదని, పోస్కో కు అప్పగించకుండా తెదేపా తరపున వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సమస్యలు పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు టి ఎన్ టి యు సి నాయకులు తెలిపారు.

# పోలి పాడ్యమి సందర్భంగా ఉప్పుటేరులో దీపాలు వదులుతున్న భక్తులు



భీమునిపట్నం : పోలి పాడ్యమి సందర్భంగా మంగళ వారం భీమిలి ఉప్పుటేరులో భక్తులు దీపాలు వెలిగించి నీటిలో వదిలారు. కార్తీక మాసం పురస్కరించుకుని మహిళలు నెల రోజులు నిత్య పూజలు చేసి ముగింపు అయిన పోలి పాడ్యమి నాడు అరటి దొప్పలలో దీపాలు వెలిగించి నదులలో వదలడం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం ఉదయం స్థానిక ఉప్పుటేరులో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అరటి దొప్పలలో దీపాలను వత్తులు తో దీపాలు వెలిగించి వదిలారు.

# గంగవరంపోర్ట్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం




గాజువాక : గంగవరం పోర్ట్ నిర్వాసితులకు న్యాయం చేస్తామని, నిర్వాసితులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చేందుకు కృషి చేస్తామని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి స్పష్టం చేసారు. జీవీఎంసీ 64వ వార్డులో గంగవరం నాలుగు గ్రామాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో గంగవరం పోర్ట్ నిర్వాసితుల సమస్యలపై చర్చించారు. నిర్వాసితులకు రావలసిన ప్యాకేజీ, జీవనభృతి చెక్కులు, జెట్టి నిర్మాణం, గ్రామ తరలింపుపై సున్నితంగా చర్చిలు జరిగాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ... త్వరలోనే ప్రభుత్వంతో మాట్లాడి నిర్వాసితులకి ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ సమస్యలన్నిటిని తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి సహకారంతో జిల్లా మంత్రులు, మత్స్యకారశాఖ మంత్రి సీదిరి అప్పల రాజుని,రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ సహకారంతో మరోసారి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదృష్టి కి తీసుకెళ్లి సమస్యల్ని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. వార్డ్ వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి ధర్మాల శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గంగవరం నాలుగు గ్రామాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పల్లేటి పెంటయ్య, ప్రెసిడెంట్ పేర్ల రథం, వైసిపి యూత్ ప్రెసిడెంట్ వాసుపల్లి వెంకటేష్, వైసిపి సీనియర్ నాయకులు కారి గోపి, వైసిపి సీనియర్ నాయకుడు పేర్ల నూకరాజు,గాజువాక 64వ వార్డు వైకాపా ప్రచార కార్యదర్శి గంటిపిల్లి అమ్మోరు(సలీమ్), పోలింగ్ బూత్ ఇంచార్జి కొవిరి బాపనయ్య, పోలింగ్ బూత్ ఇంచార్జి మాది అప్పారావు, పోలింగ్ బూత్ ఇంచార్జి కోవిరి ఆది, పోలింగ్ బూత్ ఇంచార్జి డి ఎల్ బి నూకరాజు,సాయిబాబా గుడి ట్రస్ట్ చైర్మన్ సత్తయ్య, పోలింగ్ బూత్ ఇంచార్జి బడి సోములు, వైసిపి సీనియర్ నాయకులు యర్రబాల సత్తిబాబు, ఆసిలి నూకరాజు, కార్యకర్తలు అభిమానులు తదితరులు హాజరయ్యారు.

# బెస్ట్ లీడర్ షిప్, బెస్ట్ పొలిటీషన్ గా ఎంపికైన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

### - ఎమ్మెల్యేకు నాయకుల అభినందనల వెల్లువ


చోడవరం : బెస్ట్ లీడర్ షిప్, బెస్ట్ పొలిటిషన్ గా ఇటీవల ఎంపికైన చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ నీ వైసిపి పార్టీ సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పల్ల నరసింగరావు తదితరులు ఎమ్మెల్యే ధర్మ శ్రీ కి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలతోపాటు, నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, గోవాడ సుగర్స్ పైన ప్రత్యేక దృష్టి సారించి, చెరకు రైతుల బకాయిలపై, కార్మికుల వేతనాలను చెల్లించే విధంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ కృషి చేశారని సిమ్మి నాయుడు కొనియాడారు. ఎమ్మెల్యే ధర్మశ్రీ నాయకత్వంలో మరిన్ని ప్రజా కార్యక్రమాలు చేపట్టి, ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొడ్డేడ సూర్యనారాయణ, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఆది గణపతి నాయుడు, వెంకన్నపాలెం మాజీ సర్పంచ్ ఎం సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి శుభాకాంక్షలు తెలుపుతున్న వైసీపీ నాయకులు శరగడం సిమ్మి నాయుడు, పల్లా నర్సింగరావు

# సమాచార హక్కు చట్టాన్ని పట్టించుకోని రెవెన్యూ అధికారులు

### ...తున్న బోర్డు మారదు



అచ్యుతాపురం : అచ్యుతాపురం తహశీల్దార్ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం బోర్డు చూసి కార్యాలయానికి వచ్చే పలువురు ఆశ్చర్యపోతున్నారు . సుమారు 6 సంవత్సరాలు క్రితం బదిలీ అయిన సమాచార అధికారి రామారావు, సహాయ సమాచార అధికారి జె కె ఆచార్యలు పేర్లు ఈ బోర్డుపై ఉండడం చూసి పలువురు ముక్కుమీద వేలేసుకుంటున్నారు . ఈ అధికారులు తరువాత నలుగురు అధికారులు బదిలీపై వచ్చి బాద్యతలు చేపట్టి బదిలీ అయ్యారు.

అయిన అప్పటి అధికారుల పేర్లు ఉండడం సమాచార హక్కు చట్టంపై రెవెన్యూ అధికారులకు ఉన్న గౌరవం ఏపాటిదో తెలుస్తుందని ప్రజలు బావిస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు ఈ బోర్డుపై అధికారుల పేర్లు మార్పుచేస్తే సమాచార హక్కు చట్టానికి గౌరవం లభిస్తుంది.

# బాలికల హాస్టల్లో పొట్టి శ్రీరాముల వర్ధంతి వేడుకలు



కొయ్యూరు : కొయ్యూరు మండలం రావణాపల్లి బాలికల హాస్టల్లో మంగళ వారం పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్య క్రమంలో స్కూల్ హెచ్ఎం టి.పద్మావతి, స్కూల్ స్టాప్ టి.లక్ష్మి, జీవనజ్యోతి, పి.శ్రీదేవి, ఎం.సింహాచలం, కె.బృందావనం, జి. సుబ్బలక్ష్మి, కె.సుజాత, ఆర్.కళ్యాణి, కె.లక్ష్మీ, కె.మంగాదేవి, సంధ్యారాణి, కె.గంగారత్నం, సంధ్యా రాణి, అల్లూరి సీతారామరాజు గిరిజన సంక్షేమ సేవ సంఘం అధ్యక్షురాలు శ్యామల, వరలక్ష్మి, బూరుగులయ్య పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. SANDT_TENDER_VSS_B_CLASS

**పని పేరు:** ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్ నందలి 4 స్టేషన్లు (అరకు, సింహాచలం, బొబ్బిలి, దువ్వాడ) వద్ద సమగ్ర అత్యవసర స్పందన యాజమాన్య వ్యవస్థ (వీడియో సర్వైలెన్స్ సిస్టం) ఏర్పాటు చేయుట.

**ప్రకటిత విలువ:** ₹ 1,07,89,580.50, బయానా: ₹ 2,04,000/-, పూర్తి చేయు కాలం: 3 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 25.12.2020న, **టెండరు ముగింపు తేదీ & సమయం:** 08.01.2021న 1500 గంటలకు.

ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏవైన అట్టి మాన్యువల్ ఆఫర్లు అందినచో తిరస్కరించబడతాయి.

పూర్తి వివరాలు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్సైట్: http://www.ireps.gov.in.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు

PR-421/L/20-21

# విజయభాను సంపాదకీయం

## అవాంఛనీయ వివాదం

కేంద్రానికి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి మధ్య అధికారుల విషయమై తలెత్తిన వివాదం అవాంఛనీయమైనది. పశ్చిమబెంగాల్ పర్యటనకు వచ్చిన బీజేపీ అధ్యక్షుడు నడ్డాపై గురువారం ఉదయం రాళ్ళదాడి జరగడంతో ఈ వివాదం మొదలైంది. తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేస్తున్నప్పుడు, పోలీసు అధికారులు ప్రేక్షక పాత్ర వహించారనేది బీజేపీ ఆరోపణ. శాంతి భద్రతలు రాష్ట్ర పరిధిలోని అంశం. శాంతి భద్రతల సమస్యపై వివరించడానికి రావలసిందిగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రధానకార్యదర్శికి, పోలీసు చీఫ్‌కు తాఖీదులు పంపించింది. కానీ రాష్ట్రంలో అదే రోజు (డిసెంబర్ 14) ఇతర బాధ్యతలు నిర్వహించాల్సి ఉన్నందున తాము హాజరు కాలేమని వారు కేంద్రానికి లేఖ రాశారు. ఈ వివాదంతో సంబంధం ఉన్న ముగ్గురు ఐపీఎస్ అధికారులను తమకు తిప్పి పంపాలని కేంద్రం కోరింది. ఇందుకు మమతా బెనర్జీ ప్రభుత్వం తిరస్కరించింది.

ఈ వివాదంపై కొందరి వాదనలు నిబంధనలపైనే కేంద్రీకృతమవుతున్నాయి. అధికారులను పిలిపించుకునే అధికారం కేంద్రానికి ఉంటుందా? తిరస్కరించే హక్కు రాష్ట్రానికి ఉంటుందా. రాష్ట్రాలలో పనిచేసే అధికారులపై ఎవరికి నియంత్రణ ఉంటుంది? అనే కోణాలలో చర్చలు సాగుతున్నాయి. కానీ ఇక్కడ సమస్య నిబంధనలను అర్థం చేసుకోకపోవడం వల్ల వచ్చింది కాదు. రాజకీయ విభేదాల వల్ల తలెత్తినదని గ్రహిస్తే మంచిది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీకి మధ్య కొంతకాలంగా పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్నది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇటువంటి వివాదాలు ఇంకా తలెత్తే అవకాశాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాల తరువాత కూడా మన రాజ్యాంగ వ్యవస్థ మనగలిగిందీ అంటే, అందుకు కారణం ఆనాటి నాయకులు వ్యవస్థలను గౌరవించి, కాపాడటం వల్లనే! కేంద్రానికి రాష్ట్రాలకు, ప్రజా ప్రతినిధులకు, అధికార బృందానికి మధ్య సంబంధాలు నిర్మాణాత్మకమైన రీతిలో బలపడ్డాయి. అప్పుడప్పుడూ అధికారులు రాజకీయ నాయకులతో కుమ్మక్కు కావడం వంటి ఆరోపణలు వచ్చినప్పటికీ, వ్యవస్థ దెబ్బతినలేదు. కేంద్ర రాష్ట్రాల మధ్య అడపాదడపా వివాదాలు తలెత్తినప్పటికీ, కాలానుగుణంగా పరివర్తన చెందడాన్ని కూడా గమనించవచ్చు. రాజకీయ నాయకులు బాధ్యతతో వ్యవహరించినప్పుడు వివాదాలకు ఆస్కారం ఉండదు. వివాదాలు తలెత్తినా అవి ముదిరి సంక్షోభానికి దారితీయవు. కేంద్రానికి, పశ్చిమ బెంగాల్‌కు మధ్య వివాదం కూడా రాజకీయపరమైనదే తప్ప నిబంధనలలోని అస్పష్టత వల్ల ఏర్పడింది కాదు. ఈ విషయంలో రాజకీయ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలి. పరిపాలనారంగానికి ఇరుసుగా ఉపయోగపడవలసిన ఉన్నతాధికార బృందాన్ని రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువుగా మార్చకూడదు.



గ్రేటర్ విశాఖ 22 పాత వార్డ్/ 37 కొత్త వార్డు వైఎస్సార్సీపీ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి అయిన వడ్డాది రాజు ఆరోగ్య పరిస్థితి బాగోలేదని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆపరేషన్ ఉచితంగా చేయిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది మరియు మందులు నిమిత్తం రూ.20,000 /- ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్, వార్డు ప్రెసిడెంట్ నోళ్ల పోతురాజు, రెల్లి కుల నాయకులు అశోక్, బోణి దేవా, డేవిడ్ రాజు, మాజీ సౌత్ యూత్ నాయకులు విల్లురి భాస్కర రావు, అశోక్ అసోసియేషన్ బాయ్స్, చెన్న జానకిరామ్, నర్సింమూర్తి, చెన్న వెంకటరావు, సి.హెచ్. భాను దళిత సంఘాలు నాయకులు బంగారి రవిశంకర్, పూడి మధు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దక్షిణ నియోజకవర్గం పాత 24వ వార్డు బుక్క వీధి బాల వికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట సాధన కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహాపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి పిల్లలు కు పుస్తకాలు మరియు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉమామహేశ్వరరావు, వార్డు ప్రెసిడెంట్ సన్యాసిరావు, ట్రస్టు బోర్డు మెంబర్ వంకాయల రామగోపాల్ ,అదిలు మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గంలో 29వ వార్డు చందకవీధి లో నివసిస్తున్న జి.ఈశ్వర్ 28 సంవత్సరాలు కిడ్నీలు పాడవ్వడంతో, విశాఖపట్నం ఒక ప్రైవేట్ హాస్పిటల్లో కిడ్నీ ఆపరేషన్ కోసం, డోనర్ తో సహ అన్ని టెస్టు చేసి రెండు నెలలు నుండి ఆపరేషన్లను అని తిప్పించడం వల్ల పేషెంట్ ఆరోగ్యం క్షీణించింది. విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దృష్టికి సమస్యను తీసుకురావడంతో ఎమ్మెల్యే తక్షణమే స్పందించి హాస్పిటల్ యాజమాన్యం తో మాట్లాడి 1 గంటకు సార్ ని కలవడానికి వచ్చిన వాళ్ళకి 2.30 కి ప్రోబ్లేమ్స్ క్లియర్ చేసి ఈశ్వర్( పేషెంట్ ) భార్యకు ఆర్థిక సహాయం కింద అయిదులక్షల ( 500000 /- ) ఇప్పించి ఆదుకున్నారు దట్ ఇస్ వాసుపల్లి,... ఈ కార్యక్రమంలో 29 వ వైసిపి ప్రెసిడెంట్ పితల వాసు మరియుకనకల ఈశ్వర్ , కోరాడు సురేష్ , బేవర మహేష్, అడపా శివ, తమ్మినేని శ్రీను, పీతల తేజ, వంగ కొండలరావు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



డిల్లీ చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి స్వాగతం పలికిన వై.యస్.ఆర్.సీపీ ఎంపీలు.

## తాండవ జలాశయాన్ని సందర్శించిన రెండు జిల్లాల ఎమ్మెల్యేలు



నాతవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పూర్ణచంద్రప్రసాద్, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌లు మంగళవారం నాతవరం మండలం తాండవ రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి తాండవ రిజర్వాయర్‌కు ఏలేరు కాలువ నీరు అనుసంధాన నిర్ణయం చేస్తూ 500కోట్ల నిధులు మంజూరు జిఒ విడుదల చేశారన్నారు. ఈ నిధులతో తూర్పుగోదావరి, విశాఖ జిల్లాల తాండవ రిజర్వాయర్ ఎత్తిపోతల ద్వారా నీరు అందించడం జరుగుతుందన్నారు. తాండవ రిజర్వాయర్ నుండి ప్రస్తుతం 52వేల ఎకరాల భూమికి సాగునీరు అందుతుందని, ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఇంకా ఆరు వేల ఎకరాలకు అదనంగా రైతులకు నీటిని అందించవచ్చని పేర్కొన్నారు. రైతులు రెండు పంటలు పండించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంకంరెడ్డి జమీలు, శెట్టి నూకరాజు, నాయకులు పైల సునీల్, పైల పోతురాజు, మైనం భాస్కర్‌బాబు పాల్గొన్నారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ పర్సనాలిటీ డెవలప్మెంట్ ఇంటర్నెట్ అంశాలపై శిక్షణా తరగతులు



గాజువాక: పెదగంట్యాడ మండలంలోని గొడ్డివాని పాలెం ఝాన్సీ లక్ష్మీబాయి సేవ భవనంలో కల్చర్ ఫౌండేషన్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా స్పోకెన్ ఇంగ్లీష్, పర్సనాలిటీ డెవలప్మెంట్, ఇంటర్నెట్ వంటి అంశాలపై శిక్షణా తరగతులను ఏర్పాటు చేసారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ గాజువాక కన్వీనర్ డాక్టర్ కరణం రెడ్డి నర్సింగ్ రావు పాల్గొని మాట్లాడుతూ యాంత్రిక యుగంలో మనుషుల కంటే యంత్రాలు ఎక్కువగా పనిచేస్తున్నాయని, దానికి అనుగుణంగా మనుషులు కూడా భాషపరిజ్ఞానంతో పాటు సాంకేతికంగా అభివృద్ధి చెందిన నాడే మెరుగైన ఫలితాలను సాధించడానికి వీలవుతుందన్నారు. పోటీ ప్రపంచంలో ఆర్థిక పరిపుష్టి సాధించడానికి ఈ రకమైన కోర్సులు ఎంతో అవసరమని, అందుకు కావాల్సిన సపోర్ట్ ఈ శిక్షణ తరగతులు ద్వారా పొందవచ్చునని అన్నారు. వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైఎస్ఆర్ సీపీ నాయకులు చిక్కా సత్యనారాయణ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి ఈ రకమైన శిక్షణా తరగతులు ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమన్నారు. హిందీ ,ఇంగ్లీషు లాంటి భాషలపై పట్టు సాధించినప్పుడే దేశంలో ఎక్కడైనా నిలబడడానికి అవకాశం ఉంటుందని లేనియెడల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ రకమైన శిక్షణా తరగతులు ఎప్పటికప్పుడు స్వచ్ఛంద సంస్థలతో పాటు ఇతర పారిశ్రామిక పెద్దలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్చర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పేర్ల అప్పారావు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ప్రతి రెండు నెలలకు ఒకసారి రెండు రోజుల పాటు పాఠశాల, కళాశాల చదువుతున్న విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ట్రైనింగ్ కి నడుపూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్, విశాఖ విమల విద్యాలయం నుండి 35 మంది విద్యార్థులు పెదగంట్యాడ గంగవరం కు చెందిన 15 మంది యువకులు పాల్గొన్నారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామకృష్ణ కల్చరల్ ఫౌండేషన్ సభ్యులు అబ్బాస్ చంద్రశేఖర్, జయశ్రీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ పై అవగాహన



భీమునిపట్నం : భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయతీ పరిధిలో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి వెంకటరమణ మొదటిగా గ్రామం లో ప్రచారం నిర్వహించారు అనంతరం గ్రామంలో స్వచ్ఛ భారత్ సాధించాలంటే వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు గ్రామ పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. తడి, పొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించి గ్రామ శుభ్రత కు దోహదపడాలని గ్రామస్తులను కోరారు.అనంతరం అయన స్వచ్ఛరధం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఇ ఓ పి ఆర్ డి అప్పలరాజు గ్రామ మాజీ సర్పంచ్ సమ్మి డి. శ్రీను తదతరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

*- 300మందితో వైస్సార్సీపీ లో చేరిన ట్రేడ్ యూనియన్ నాయకుడు, ఆంధ్ర ప్రదేశ్ బీ.సీ.వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బొలుగు రాజు పాత్రుడు*



విశాఖపట్నం : ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల అనేక మంది బడుగు బలహీన వర్గాలు కడుపునిండా తిండి తింటున్నాయని విశాఖ దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.

మంగళవారం 32 సంవత్సరాలుగా ట్రేడ్ యూనియన్ నాయకునిగా, ఆంధ్ర ప్రదేశ్ బీ.సీ.వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుని సేవలందిస్తున్న విశాఖ వన్ టౌన్ ప్రాంతానికి చెందిన ప్రముఖుడు బొలుగు రాజు పాత్రుడు వైసీపీ పార్టీలో 3వందలమంది అనుచరులతో పార్టీలో చేరిన సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ జగన్ పనితీరు మెచ్చి అనేకమంది పార్టీలో చేరుతున్నారన్నారు.

రాజు పాత్రుడు కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజు పాత్రుడు మాట్లాడుతూ పది సంవత్సరాలు ఇండియన్ ఆర్మీ లో నాయక్ గా సేవలందించానని, వైజాగ్ పటం క్లబ్ కార్యదర్శిగా గత ఆరు సంవత్సరాలుగా సేవలందిస్తున్నానని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై రాజకీయాల్లోకి వస్తున్నట్లు రాజు పాత్రుడు తెలిపారు. పార్టీ పరంగా ఏ భాద్యత అప్పగించినా శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. పార్టీ బలోపేతానికి పాటుపడతానని రాజు పాత్రుడు తెలిపారు. డైనమిక్ శాసనసభ్యుడు వాసుపల్లి నాయకత్వంలో నియాజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని రాజుపాత్రుడు అన్నారు. అనంతరం వాసుపల్లికి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు. రాజు పాత్రుడు అభిమానులు వైస్సార్ పార్క్ నుంచి శాసనసభ్యుని ఆఫీస్ వరకు ఊరేగింపుగా వచ్చి సందడి చేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా నాయకురాలు పీలా వెంకట లక్ష్మి రాజుపాత్రుడు అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రాజు పాత్రుడుకు శుభాకాంక్షలు తెలియచేసారు.



# నందవరపు శ్రీనువాస్ సేవలో ముందంజ



పరవాడ : పెదముషిడివాడ వైసిపి నాయకులు మరియు ఎంపిటిసి అభ్యర్ధి నందవరపు శ్రీనువాస్ సేవలో ముందంజలో ఉన్నారు. కరోనా సమయంలో అటోడ్రైవర్లుకు బియ్యం, పప్పు, కాయగూరలు తథితర నిత్యావసర సరుకులు పంపిణీ చేసి అటోడ్రైవర్లు పట్ల మానవత్వము చాటుకున్నారు. రాజకీయాలుకు అతీతింగా నిరుపేదలుకు సేవలు అందిస్తున్నారు. ఇటీవలే మండలములో పెదముషిడివాడ పంచాయితీ గండివానిపాలెం గ్రామంలో కురిసినవర్షాలు కారణంగా గ్రామంలో వెళ్ళడానికి పూర్తిగా రోడ్డు మరియుగ్రామ శ్రీరాములు గుడి పూర్తిగా వర్షపు నీరు ఉండటముతో రహదారి శిదిలావస్ధలో గురైంది. అదే విధంగా సామాజిక భవనం కూడా నీరునిల్వ ఉండట ముతో ప్రమాదం జరుగు తుంది అని తెలుసుకున్న ఎంపిటిసి అభ్యర్ధి నందవరపు శ్రీనువాస్ మనస్సు చలించి పోయింది. అయన ఒకఅడుగు ముందుకు వేసి స్ధానిక గ్రామంలో మట్టిని పూడితచేసే కార్యక్రమానికి శ్రీకారము చూట్టారు. ప్రభుత్వాలు మారుతున్నా గండివాని పాలెం గ్రామం అభి వృద్ధికి నోచుకోలేదు అన్నారు. తన పుట్టిన ఊరుకి సేవ చేయడములో అనందము ఉంది అని నందవరపు శ్రీనువాస్ తెలిపారు. ఈయన చేసే సేవలు పట్ల పలువురు హర్షం వ్యక్తము చేశారు.

# కాశీపురంలో ఘనంగా మెగా క్రిస్మస్



దేవరాపల్లి : సీయోను ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో మెగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కాశీపురం గ్రామంలో దేవుపల్లి రాంబాబు, హారిక గృహంలో వద్ద మంగళవారం జరిగాయి . ఈ కార్యక్రమానికి నిస్సి మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ గొర్లె టైటస్ అధ్యక్షత వహించారు.

క్రిస్మస్ సందేశాన్ని ఏలూరు పట్టణం నుంచి వచ్చిన రెవరెండ్ పి. జీవన్ కుమార్, డైరెక్టర్ - విన్ అవర్ నేటివ్ష మినిస్ట్రీస్ క్రిస్మస్ సందేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్ గ్రీటింగ్స్ డాక్టర్ ఏ.జి.ప్రసాద్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న క్రిస్టియన్ సోదరులు అంతా హాజరు అయ్యారు. గొర్లె గ్రేస్ టైటస్ కేక్ కట్ చేసి క్యాండిల్ సర్వీస్ చేశారు. పాస్టర్ లాజరస్ క్యాండిల్స్ వెలిగించారు.

ఈ కార్యక్రమంలో కాశీపురం గ్రామ పెద్దలు బండారు దేవుడు నాయుడు, చలుమురి చంద్ర మోహన్‌రావు, దాసరి మంగు నాయుడు, రెవరెండ్ జె. సాల్మన్ రాజు, మచ్చ రామారావు, జయరాజు, అర్జీ రామారావు, మల్లే టి అర్జున్, సీయోను ప్రార్ధన మందిరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

## రాజకీయ నాయకులకు గుర్తుకు రాలేదా...



భీమునిపట్నం : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించడంలో రాజకీయ నాయకులు వైపల్యం చెందారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 68 వ వర్ధంతి మంగళవారం కాగా స్ధానిక బీచ్ రోడ్డులో ఉన్న పొట్టి శ్రీరాములు వర్ధంతిని చేయడానికి గానీ ఆ విగ్ర హం కనీసం భీమిలి లో ఉందోలేదో కూడా తెలియని పరిస్థితి. అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి. రాజకీయ నాయకు లకు గుర్తుకు రాలేదా అని పలువురు చెవులు కొరుక్కుంటున్నారు.

# శానిటేషన్ పట్ల
# మనుషుల యొక్క అలవాట్లు దృక్పథం మారాలి

**జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి, డిఎల్‌పిఓఆర్ శిరీష రాణి ఆధ్వర్యంలో ర్యాలీ**



షాపు యజమానులు కు సూచనలు ఇస్తున్న డీపీఓ,డీయల్పీఓ, ఎంపీడీవో

నర్సీపట్నం/నక్కపల్లి/పాయకరావుపేట : శానిటేషన్ పట్ల మనుషుల యొక్క దృక్పథం అభిప్రాయం మారాలని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి కోరారు.

జిల్లాలోని ప్రస్తుతం వ్యర్థం పై యుద్ధం పేరుతో జరుగు తున్న కార్యక్రమంలో నక్కపల్లి పాయకరావుపేట మండలం లో పాల్గొన్నారు. షాపులు దుకాణాలు నిర్వహించే వారిని సమీకరించి వారితో అవగాహన ర్యాలీ ని వీధులలో నిర్వహించారు. ఎన్ని రకాలుగా అవగాహన కల్పించినప్పటికీ శాని టేషన్ పట్ల అవగాహన పెంచుకుని వీధులను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలనేది అలవాటుగా ప్రజలకు రావడమే తమ ప్రధాన ధ్యేయమని అన్నార్ను. ఈ కార్యక్రమంలో చెత్తతో సంపద తయారీ కేంద్రాలను సందర్శించి అక్కడ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సీతా రామరాజు, డీయల్‌పి లో ఆర్ శిరీష రాణి, ఎంపీడీవో యన్ రమేష్ రామన్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నాలుగు ఇసుక బళ్ల పట్టివేత

## మాకవరపాలెం ఎస్సై కరక రాము

మాకవరపాలెం : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ఎడ్లబళ్లను పట్టుకున్నామని మాకవరపాలెం ఎస్సై కరక రాము తెలిపారు. మండలంలోని తాడపాల వద్ద సర్పానది నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా బుచ్చన్నపాలెం వద్ద నాలుగు ఎడ్లబళ్లను పట్టుకున్నామన్నారు. వీటిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామన్నారు.

# వసుధా పార్మా కంపెనీ లో
# ట్రైనీల కోసం ఇంటర్వ్యూలు

భీమునిపట్నం : స్థానిక ఎస్ వివిఎల్‌ఎన్ఎస్ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో, జవహర్ నాలెడ్జ్ సెంటర్ అధ్వర్యంలో వసుధాపార్మా సెంటర్ లో ట్రైనీ ల కోసం బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గ్లోరీ దయా కుమారి తెలిపారు. ఆరోజు ఉదయం 10.30కు నిర్వహించనున్న ఇంటర్వ్యూకు 26 లోపు వయస్సు ఉండి, బియస్సీ కెమిస్ట్రీ ఉత్తీర్ణత సాధించిన యువకులు తమ రెజ్యూమ్ తో హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9553558191 నంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

## నేడు సివిల్ ఇంజనీరింగ్‌లో
# అంతర్జాతీయ కార్యశాల

## కన్వీనర్ ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో నేడు అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు సదస్సు కన్వీనర్ ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ సోయిల్ మెకానిక్స్ అండ్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్, ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ, , ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా స్కోర్ అండ్ ఎరోజిన్ అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాయన్నారు. సదస్సును ఆన్‌లైన్ విధానంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం ఉదయం ప్రారంభిస్తారన్నారు. సదస్సులో కొరియా, అమెరికా, ఐఐటి హైదరాబాదు, ఇటలీ, మలేషియా తదితర దేశాలకు చెందిన నిపుణులు పాల్గొని విశిష్ట ఉపన్యాసాలను అందిస్తారన్నారు. సదస్సుకు 18 దేశాలకు చెందిన 500 మందికిపైగా ప్రతినిధులు ఆన్‌లైన్‌లో హాజరవుతారన్నారు.

## స్వయంభు గౌరీశ్వర ఆలయంలో
# పోలి పాడ్యమి వేడుకలు



స్వయంభు గౌరీశ్వర స్వామి పుష్కరిణి వద్ద
పోలి పాడ్యమి కోలాహలం

చోడవరం : పట్టణంలోని స్వయంభు గౌరీశ్వర స్వామి ఆలయంలో సోమవారం పోలి పాడ్యమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుండి స్వామివారి పుష్కరిణిలో జ్యోతులను వెలిగించేందుకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా పుష్కరిణిలో జ్యోతులను వెలిగించి స్వయం భాగము, దీప దానాలను చేపట్టారు. ఆలయ అర్చకులు కొడమంచిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# ఈనెల 21న నర్సీపట్నంలో
# రక్తదాన శిబిరం

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

నాతవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 21న నర్సీపట్నం పెదబడ్డేపల్లి వైసిపి క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న యువకులు ఈ రక్తదాన శిబిరంకు హాజరై రక్తాన్ని దానం చేయాలన్నారు. అదే విధంగా అదే రోజు నియోజకవర్గంలో ఉన్న అన్ని పిహెచ్‌సిల్లో వికలాంగులకు వీల్‌చైర్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల సునీల్, పైల పోతురాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కరక అప్పలరాజు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు
# నిఘంటువు పుస్తకాలు పంపిణీ

దేవరాపల్లి : మండలంలోని ముసిడిపల్లి, ఏ. కొత్తపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9,10 తరగతి పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ కాశీ విశ్వేశ్వర రావు విద్యార్థులకు విజ్ఞాన నిఘంటువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సుబ్రహ్మణ్యం, సంధ్యారాణి, ఉపాధ్యాయ సిబ్బంది పెద్దాడ వెంకట రమణ, శ్రీనివాస్, జగ్గారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి‘ఓటు’.. ‘వజ్రాయుధం’

## 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలి
## మాజీ వైసీపీ యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : ఓటరు నమోదు ప్రక్రియపై యువతలో చైతన్యం తీసుకు వచ్చిన.. ‘విల్లూరి’ సామాన్యుడి.. ‘ఓటు’..‘వజ్రాయుధం’ అని, 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని.. ఎక్స్ వైసిపి యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు యువతకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాల మేరకు.. విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డులో.. ఓటరు నమోదు ప్రక్రియలో విల్లూరి చురుగ్గా వ్యవహరించారు. ఓటుపై యువతీ యువకుల్లో చైతన్యం తీసుకువచ్చి ఓటరు నమోదు పక్రియలో ముఖ్యభూమిక పోషించారు.


ఆయన చొరవతో ఇందిరా ప్రియ దర్శిని స్టేడియంలో జరిగిన ఓటరు నమోదు కార్యక్రమంలో యువతీ యువకులు ఉత్సాహంగా ఓటర్లుగా నమోదు అయ్యారు.



**31వ వార్డ్ సాయి పూజా ఫౌండేషన్ అఫీస్ లో మంగళవారం ఆర్థికంగా బాగా చితికిపోయిన కప్పరాడకు చెందిన శ్రీదేవి అనే మహిళకు మాజీ కార్పొరేటర్ సాయిపూజ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వానపల్లి రవికుమార్ నిత్యావసర సరుకులు, రైస్ బ్యాగ్ అందజేశారు. శ్రీదేవి రైల్వేన్యూ కాలనీ, జి. హెచ్ స్కూల్ పూర్వ విద్యార్థుల ద్వారా తనకు, తన కుమారుడికి ఆరోగ్యం బాగాలేదని శ్రీదేవి తెలియజేసిన మేరకు ప్రతీ నెల నిత్యవసర సరుకులు ఇస్తున్నానని తెలియ చేశారు. మానవతాదృక్పదంతో స్పందించినందుకు జి. హెచ్. స్కూల్ పూర్వ విద్యార్థులు రవికుమార్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ కార్యదర్శి సారిపల్లి మహేష్,అయంకల శ్రీనివాస్,నిమ్మకాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.**

# ఏయూ సిఎస్ఓగా మహమ్మద్ ఖాన్

## ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాన్

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వ విద్యాలయం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్(సిఎస్ఓ)గా విశ్రాంత ఏడిసిపి మహమ్మద్ ఖాన్ నియమితులయ్యారు. మంగళవారం ఉదయం ఆయన తన నియామక ఉత్తర్వులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి స్వీకరించారు. వర్సిటీ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఆస్థులు పరి రక్షణ పటిష్టం చేయడం సాధ్య పడుతుందన్నారు. విశ్వవిద్యా లయంలో పూర్తి స్తాయిలో బద్రత చర్యలు చేపట్టాలని సిఎస్ఓకు సూచించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి సిఎస్ఓగా ఖాన్ బాధ్యతలను స్వీకరించారు. రూసా 2.0 పథకంలో భాగంగా వర్సిటీకి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను నియమించాలని ప్రభుత్వం సూచించింది. దీనిలో భాగంగా విశ్రాంత పోలీసు ఉన్నతాధికారి మహమ్మద్ ఖాన్‌ను నియమించినట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్ తెలిపారు. విశ్వవిద్యాలయం ఆస్థుల పరిరక్షణకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని సిఎస్ఓగా నియమితు లైన మహమ్మద్ ఖాన్ తెలిపారు. తనకు ఈ బాధ్యతను అప్ప గించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం

## పాడేరు డిఎల్‌పిఒ పిఎస్.కుమార్



కొయ్యూరు : సామాజిక ప్రదేశాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవడం, నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే చెత్త వేయడం వంటి సామాజిక బాధ్యతలు ప్రజలు సక్రమంగా నిర్వర్తిస్తేనే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని పాడేరు డిఎల్‌పిఒ పిఎస్.కుమార్ అన్నారు. మంగళవారం కొయ్యూరు మండలం బకులూరులో ఏర్పాటు చేసిన మనం-మన పరిశుభ్రత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం ఆవిర్భవిస్తుందన్నారు. గ్రామాలలో వ్యర్థాల ద్వారా అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. వాటిపై సామాజిక బాధ్యత తీసుకుని ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోజువారీగా ఉత్పత్తి అవుతున్న తడి చెత్తతో సేంద్రీయ ఎరువు తయారు చేసి, స్థానిక రైతులకు అందచేసే ప్రక్రియ ప్రారంభించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి రామగోవిందు, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు, చిన్న వ్యాపారులు పాల్గొన్నారు.

# 'దిశ'పోలీసు స్టేషన్ కి సర్వీసు రోడ్ నిర్మించండి

## సీఎం దృష్టికి తీసుకెళ్లిన సీఆర్పీఎఫ్




విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ నగరం మొత్తానికి ఏర్పాటుచేసిన ఎండాడ దిశ పోలీసు స్టేషనుకి త్వరితగతిన సర్వీసు రోడ్ ఏర్పాటుచేయాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం విజ్ఞప్తి చేశారు,మంగళవారం నక్కవాని పాలెం లో ఫోరం లీగల్ సెల్ జిల్లా అధ్యక్షురాలు న్యాయవాది ఎ. ప్రవీణ నేతృత్వంలో ఫోరం సమావేశం జరిగింది, దీనిలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు,బాలలు సంరక్షణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎం డాడ లోని దిశ పోలీసు స్టేషన్ చక్కని,మెరుగైన ఫలితాలు అందిస్తుం డడం అభినందనీయమన్నారు. నిత్యం నగరంలోని కక్షిదార్లు, ఫిర్యా దీదారులు, బాలల తల్లి దండ్రులు,పిల్లలతో కౌన్సిలింగ్ ల కోసం వెళుతున్న వారు ఇబ్బందులతో రాంగ్ రూట్ లో జాతీయ రహదారిపై నుండి ద్విచక్ర వాహనాలు ఆటోలు, ఇతర వాహనాల ద్వారా, ఈ స్టేషన్ కి వెళు తున్నారని వాపోయారు,దీని వల్ల నిత్యం ఎన్నో వాహన ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు,దీంట్లో ఎక్కువగా బాలలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు, ఎండాడ జంక్షన్ నుండి పోలీసు స్టేషన్ కి చేరుకోవాలంటే జాతీయ రహదారి లా కళాశాల జంక్షన్ దగ్గర నుండి భారీ వాహ నాల మధ్య మలుపు తిరిగి ఈ పోలీసు స్టేషన్ కి చేరుకోవాలంటే అధిక దూరం, వ్యయ ప్రయాసలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు,అంతేకాకుండా ఎన్నో ఏళ్ల క్రితం నుండే ఈ స్టేషన్ కి కొద్ది దూరం వరకు సర్వీసు రోడ్ వెసులుబాటు లో ఉందన్నారు,ఈ రోడ్ ను కలుపుకెలుతు చెట్లు,గోతులతో నిండివున్న స్థలాన్ని కొద్దిపాటి చదును చేసుకెల్లి చిన్న పాటి సర్వీసు రోడ్ ని నిర్మించి కలపగలిగితే తక్కువ వ్యయంతో చక్కని ప్రమాద రహిత రహదారి ఏర్పాటు అవుతుందని స్టేషన్ కు సులువుగా చేరుకోవచ్చని గుర్తు చేశారు,ఈ సర్వీసు రోడ్ త్వరిత గతిన ఏర్పాటు చేసేలా, ముఖ్యమంత్రి,రోడ్లు,భవనాలు శాఖ,హోం శాఖ,మునిసిపల్ శాఖ మంత్రులు,నేషనల్ హైవే అథారిటీ ఇండియా అధికారులు దృష్టికి,మెయిల్ ద్వారా లేఖల రూపంలోనూ తీసుకువెలుతున్నామని అన్నారు.

సీర్పీఎఫ్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షురాలు న్యాయవాది ఎ.ప్రవీణ మాట్లాడుతూ కొన్ని కేసుల సందర్భాల్లో ఈ పోలీసు స్టేషనుకి వెళ్ళేటప్పుడు సర్వీసు రోడ్ అందు బాటులో లేకపోవడం వల్ల స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు,కక్షిదారులు,పిల్లలు వాహన ప్రమాదాల బారిన పడుతున్నట్టు తాము గమనించామని అన్నారు,సర్వీసు రోడ్ నిర్మించే వరకు తాము ప్రభుత్వం పైనా అధికారులపై ఒత్తిడి పెంచడంతో పాటు పోరాటం చేయనున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బి.శకుంతల, జిల్లా సైకాలజీ విభాగం అధ్యక్షుడు డాక్టర్ కె.జగ్గారావు, కార్యదర్శులు పి.శేఖర్,కరుణాకర్, చిన్న తల్లి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల ఆరోగ్యం పై వైసీపీ ప్రభుత్వం విఫలం




పాడేరు : ముంచంగిపుట్టు వైద్య సిబ్బంది నియమించ కాకపోతే నిరాహార దీక్ష దీక్ష తప్పదు ప్రభుత్వాన్ని హెచ్చరించిన. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్... ముంచంగిపుట్టు మండలం లో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ పర్యటించి ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించిన అనంతరం రోగులకు పరామర్శించిన అనంతరం స్థానిక విలేకరులతో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాఆరోగ్యాన్ని గాలికి వదిలిన రాష్ట్ర ప్రభుత్వం పరిపాలిస్తుంది. అని మారుమూల ముంచంగిపుట్టు మండలం లో సిఎస్సి లో పూర్తి స్థాయి వైద్య సిబ్బందిని నియమించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని తెలుగుదేశం ప్రభుత్వ పి.హెచ్సి ను సి హెచ్ సి గా చేసుకో గలిగామని మూడు నెలలకు గాను ఆరు లక్షల రూపాయలు ఇవ్వవలసి ఉండగా కేవలం లక్ష నలభై వేలు మాత్రమే ఇస్తుందని ఇది చాలా దుర్మార్గమని ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల వచ్చిన రోగులు రాత్రి వేళల్లో ఉండలేని పరిస్థితి నెలకొని ఉందని గిరిజన ప్రాంతంలో అనేక మంది స్టాఫ్ నర్సులు గా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేయలేకపోతోంది గిరిజన ప్రాంతం పట్ల గిరిజన ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ప్రజా ఆరోగ్యం పై తనే స్పందించాలని లేదంటే పూర్తి స్థాయి వైద్య సిబ్బంది నియమించే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని రాష్ట్రంలో అసమర్ధ పాలన జరుగుతున్నప్పుడు ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా కనీస స్పందన కూడా లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయి నిధులు విడుదల చేయాలి ఉన్న పోస్టులు అన్ని వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేదంతే నిరాహారదీక్ష తప్పదని ప్రభుత్వానికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డంగి రామ్మూర్తి. శాస్త్రి బాబు. క వేర్ల పద్మ. లక్ష్మణ్. పాండురంగ స్వామి. వెంకట్రావు. బాబుజి. మధు. మహేశ్వరి. గంగాధర్. సాగర్ పాల్గొన్నారు,

# ఉద్యోగులు వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి




శిక్షణ తరగతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ వి.క్రిష్ణమోహన్

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉద్యోగులు తమ వృత్తి నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరచుకోవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ స్టాఫ్ కళాశాలలో ఏయూ ఉన్నతాధికారులు, సిబ్బందికి అందిస్తున్న వారం రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రసంగించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్ మాట్లాడుతూ ఉద్యోగులు పనితీరుపై సంస్థ పనితీరు, ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. వ్యక్తి ప్రయోజనాలకంటే వ్యవస్థ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సాంకేతికతను లాభదాయకంగా నిలుపుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ వర్సిటీ డిఆర్, ఏఆర్, సూపరింటెంట్ స్థాయి బోధనేతర సిబ్బందికి ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారం రోజుల శిక్షణలో భాగంగా సిబ్బందికి అవసరమైన విభిన్న నైపుణ్యాలను వృద్ధిచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కేంద్రం సహాయ సంచాలకులు ఆచార్య ఎన్.ఎ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు. వారం రోజుల శిక్షణ కార్యక్రమంలో 40మంది వివిధ స్థాయి బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ 16 వార్డు లో అగ్నిప్రమాదం

**బాధితులను పరామర్శించి వారికి నష్ట పరిహారం అందించే చర్యలు చేపడతామన్నారు వైఎస్సార్ సీపీ నాయకులు**



నర్సీపట్నం : మున్సిపాలిటీ లోని 16 వార్డు లో అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదవ శాత్తు నిప్పు అంటుకొని కమ్మ ఇల్లు దగ్ధం. మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ హఠాత్ పరిణా మంతో శారద నగర్ లోని 16 వార్డు వాసులంతా ఆందోళనకు గుర య్యారు. అగ్ని ప్రమా దానికి గల కారణాలు పూర్తిగా తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తు న్నారు. వార్డు వైఎస్ఆర్ సీపీ నాయకులు చెరుకూరి సతీష్ తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని పరామర్శించారు. అప్పటికే జరగాల్సిన ప్రమాదం జరిగిపోయింది. 15 బస్తాల ధాన్యం, రెండు బీరువాలోని ఖరీదైన బట్టలు, తమ కూతురు పెళ్లికి సిద్ధం చేసిన సామాన్లు మూడు మంచాలు కొంత బంగారం కాలి బూడిద అయినట్లు బాధితులు తెలిపారు. దీనికి సంబంధించి అగ్నిమాపక సిబ్బంది వచ్చి నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులు పంపిస్తామని వారికి ఒక ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చారు. సందర్శించిన వారిలో వీరమాచినేని జగదీశ్వరి తో పాటు మళ్ళ గణేష్ దాడి బుజ్జి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని వికాస్ సతీష్ అన్నారు.

# రైతులకు పరిహారం చెల్లించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి కర్రి అప్పారావు**



అచ్యుతాపురం : వెదురువాడ రైతులకు పరిహారం చెల్లించిన తరువాతే ఇళ్ల స్థలాలు పంపిణీ చేపట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కర్రి అప్పారావు అన్నారు. మంగళవారం ఆయన రైతులతో కలిసి వెదురువాడ రైతుల సమస్యలపై తహశీల్దార్ రాంబాయి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. దీనిపై అర్హులైన వారందరికి న్యాయం చేస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు పుర్రె శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కూండ్రపు సోమునాయుడు, నాయకులు గొర్లె నూకరాజు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు**



దేవరాపల్లి : రైవాడ ఆర్అండ్బి రోడ్డు నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు అనుకొని వెంకన్న ఇంటి వరకు నిర్మించిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు మంగళవారం పరిశీలిం చారు. ఉపాధి హామీ పథకం నుంచి మంజూరైన 10 లక్షలతో చేపట్టిన రోడ్డు పనులు పరిశీలించి, పనుల నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ ఇబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, డాక్టర్ సింహాచలం నాయుడు, తహసీల్దార్ రమేష్ బాబు, వ్యవ సాయాధికారి ఎం ఎస్వి చలం, కె.వి.రమణ, వేచలపు అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా శివ పార్వతుల కల్యాణం







మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 6 వ వార్డు పీఎం పాలెం చివర బస్ స్టాప్ వద్ద కొలువు దీరిన పద్మసాయి షిరిడి సాయిబాబా ఆలయంలో మంగళవారం శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనువాసు మాట్లాడుతూ కార్తీకమాసం నెల రోజులు భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారని, పోలిపాడ్యమి కావడంతో ఎన్నడూ లేని విధంగా ఆలయానికి భక్తుల తాకిడి పెరిగిందని,అందులో ఈ ఎండల మల్లికార్జున స్వామికి భక్తులే స్వయంగా 108 శివలింగాలుకు అభిషేకం చేసుకునే అవకాశం ఉన్నందున భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారని అన్నారు.కోవిడ్ నిబంధ నలు పాటిస్తూ భక్తులకు ప్రధాన అర్చకులు జగదీశ్ శర్మ శివ పార్వతుల కల్యాణ దర్శనం కల్పించారని,అనంతరం అన్న సమారాధనకు సుమారు 1500 మంది భక్తులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఇ.ఎన్.ఎస్ చంద్ర రావు, గొల్లంగి ఆనంద్ బాబు,పిన్నింటి రాంబాబు, కోళ్ల గోవింద్, నారాయణ, ప్రధాన అర్చకులు జగదీశ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# 1000 మంది భక్తులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ



పులిహార ప్యాకెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే సోదరుడు జయదేవ్, ఆలయ కమిటీ చైర్మన్ గునూరు సత్యనారాయణ తదితరులు

చోడవరం : పోలి పాడ్యమి సందర్భంగా స్థానిక స్వయంభూ గౌరీశ్వర స్వామి ఆలయంలో సోమవారం మధ్యాహ్నం సుమారు 1000 మంది భక్తులకు పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరుడు పప్పల జయదేవ్, ఆలయ కమిటీ చైర్మన్ గూను రు సత్యనారాయణ, సభ్యులు చేతుల మీదుగా భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మారిశెట్టి శ్రీకాంత్, ఓరుగంటి నెహ్రూ, జ్యోతుల రమేష్, బొడ్డు శ్రీరామ్ మూర్తి, వడ్డాది నరసింహం మూర్తి పంతులు, ఉప్పల బాబు, మా పిరెడ్డి సూర్యనారాయణ, పి వెంకటేష్, గౌరీ అన్నపూర్ణ అన్నదాన కమిటీ సేవకులు జ్యోతుల గోపి, కరణం నరసింహ మూర్తి, సకలా సూరిబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే పరమావిధి : కందుల నాగరాజు




విశాఖపట్నం : ప్రజా సేవే పరమావిధిగా పనిచేస్తున్నట్లు 32వ వార్డ్ వైసీపీ నాయకుడు, కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు తెలిపారు. మంగళవారం వార్డు పరిధిలోని ముగ్గురు వికలాంగు లకు వాకింగ్ స్టాండ్లను పంపిణీ చేసిన సందర్భంలో నాగరాజు మాట్లాడుతూ తన పరిధిలో అందరికీ సహాయపడుతున్నట్లు చెప్పారు.తనకు అవకాశమిస్తే వైసీపీ తరపున పోటీ చేసేందుకు సిద్ధమని నాగరాజు ప్రకటించారు.వార్డ్ ప్రజలకు చేసిన సేవలే తనను గెలిపిస్తాయని నాగరాజు ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో నీలబాబు,అశోక్,సత్తిబాబు,శ్రీను,మేరీ,లారా, కుమార్,హరీష్,గణేష్,రమేష్,అదిబాబులు పాల్గొన్నారు.

### అత్యంత అరుదైన గర్భాశయ స్థితి

## 'కోరియోయాంజియోమా ఆఫ్ ద ప్లాసెంటా'కు విజయవంతంగా చికిత్స

### మెడికవర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డా.బి.సౌదామిని





విశాఖపట్నం : 25 సంవత్సరాల వయసు కలిగిన మహిళ అలేఖ్య తన 12 వారాల గర్భంలో అత్యంత అరుదైన రీతిలో బొడ్డు తాడు వద్ద కోరియోయాంజియోమా ఆఫ్ ద ప్లాసెంటా సమస్యను గమనించారు. ఇది మావికి సంబంధించి అరుదైన కణితి . దీనిలో రక్తనాళాలు తీవ్రమైన కణజాల వృద్ధి కారణంగా ఏర్పడుతుంది. అయితే ఈ సమస్య కారణంగా అత్యంత తీవ్రమైన సమస్యలైనటువంటి నాన్ - ఇమ్యూన్ హైడా రాప్స్( శరీరం ఉబ్బుట), పుట్టుకతోనే లోపాలు, హిమోలిటిక్ ఎనీమియా, పాలీహైడ్రాఅమినోస్, ఇంట్రాయుటేరిన్ గ్రోత్ రిస్ట్రిక్షన్ (ఐయుజీఆర్ - గర్భాశయం లోపల పెరుగుదల లోపాలు), ఇంట్రా యుటేరిన్ ఫెటల్ డిమైజ్ (ఐయుఎఫ్డీ) - గర్భంలోనే పిండం మరణించడం, వంటి సమస్యలు కలుగుతాయి. కోరియోయాంజియోమా ఆఫ్ ద ప్లాసెంటా సమస్య తో బాధపడుతున్న అలేఖ్య కు ఇంట్రాయుటేరిన్ గ్రోత్ రిస్ట్రిక్షన్ (ఐయుజీఆర్), పిండం ఎదుగుదల సరిగా లేకపోవడం మరియు నెలలు నిండకుండానే శిశువు జన్మించే అవకాశాలను పలుమార్లు చేసిన అల్ట్రాసౌండ్ పరీక్షల ద్వారా వెల్లడించడం జరిగింది. 20వ వారానికి ముందుగానే ఎంటీపీ కోసం రోగి సిద్ధమయ్యారు. ఎందుకంటే, బొడ్డు తాడు వద్ద కణితి అత్యంత వేగంగా వృద్ధి చెందుతుండటం మరియు బిడ్డ ఎదుగుదల సమయంలో అవసరమైన రీతిలో రక్తసరఫరా జరుగకపోతుండటం దీనికి కారణం.

గర్భం దాల్చడమనేది ఈ మహిళకు అత్యంత విలువైన సందర్భం కావడం (గతంలో శిశువు ఎదగక పోవడం, గర్భస్రావం జరుగడం వంటి సంఘటనలు ఎదుర్కొని రెండవసారి గర్భం దాల్చడం)తో రోగిని ఎంటీపీ చేయించుకోవద్దని సూచించడంతో పాటుగా ప్రతీ వారం సీరియల్ అల్ట్రాసౌండ్ పరీక్షలు చేయడం ద్వారా పర్యవేక్షించడం ప్రారంభించారు. రోగికి అవసరమైన పోషకాలు, సప్లిమెంట్స్ అందించడం ద్వారా ఐయుజీఆర్తో పోరాటం చేశారు. ఏడవ నెల నిండిన తరువాత వరుసగా చేసిన గర్భాశయ డాప్లర్ అధ్యయనాలు ఐయుజీఆర్ సూచించడంతో పాటుగా పరిమితంగానే పిండంకు రక్తసరఫరా కావడంతో రక్తహీనత ఛాయలు కనిపిస్తుండటంతో పాటుగా శరీరం ఉబ్బటం మరియు తేలిక పాటి హృదయసంబంధిత వ్యాధిని డాక్టర్లు కనుగొన్నారు. కన్సల్టెంట్ గైనకాలోజిస్ట్ డా.బి.సౌదామిని మరియు నియోనాటాలజిస్ట్ డా . ఎం . సాయి సునీల్ కిషోర్ రోగికి కౌన్సిలింగ్ చేయడంతో పాటుగా ఆమెకు స్టెరాయిడ్స్ కోర్సు సూచించారు. దీనితో పాటుగా ఎంపికచేసిన ఎల్ఎస్సీఎస్ సైతం చేశారు. ఈ శిశువుకు జన్మనివ్వడంతో పాటుగా నియోనాటాలజిస్ట్కు అప్పగించారు. సాధారణ పరిస్థితిలోనే మావిని వేరు చేస్తుండగా అతి పలుచటి బొడ్డు తాడు మావి వద్ద వేరు అవ్వటంతో పాటుగా అక్కడ అతిపెద్దదైన 10 -10 సెంటీమీటర్ల వాస్క్యులర్ వృద్ధిని సైతం గమనించారు. ఆ మావిని మాన్యువల్గానే తొలగించారు. ఈ శిశువును పరీక్షించడంతో పాటుగా ఎన్ఐసీయు వద్ద నియోనాటాలజిస్ట్ చికిత్స అందించారు. ఈ శిశువుకు ఇంటెన్సివ్ కేర్తో పాటుగా వెంటిలేషన్ కూడా కావాల్సి వచ్చింది. శిశువు ఆరోగ్యం మెరుగుపడిన తరువాత డిశ్చార్జ్ చేశారు. ఆస్పత్రి వద్ద అందించిన సంరక్షణ, ప్రణాళిక, సమయానికి తగు రీతిలో జోక్యం చేసుకోవడం పట్ల మెడికవర్ గైనకాలజిస్ట్ డాక్టర్ బీ సౌదామినిబీ ఫెటల్ మెడిసన్ స్పెషలిస్ట్ డాక్టర్ మాధురి మరియు నియోనాటాలజిస్ట్ డాక్టర్ సాయి సునీల్ కిశోర్కు తన కృతజ్ఞతలను రోగి తెలియజేశారు.

**మెడికవర్ హాస్పిటల్స్ గురించి :** పోలాండ్లో అత్యంత నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలకు పెరిగిన డిమాండ్ను అందుకునే లక్ష్యంతో 19995లో ఏర్పాటైన మెడికవర్ హాస్పిటల్స్ అనంతర కాలంలో ఇతర దేశాలకు ఇదే తరహా అవసరాలను తీర్చేందుకు ఏర్పడింది. నేడు, మెడికవర్ యొక్క ఆరోగ్య సంరక్షణ సేవలలో 26 ఆస్పత్రులు, 125కు పైగా ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు మరియు 16 ఫెర్టిలిటీ క్లీనిక్స్ జర్మనీ, పోలాండ్, టర్కీ, బెలారస్, బల్గేరియా, జార్జియా, రొమానియా, సెర్బియా, మాల్డోవా, ఉక్రెయిన్, ఇండియాలలో ఉన్నాయి మరియు 3500కు పైగా స్థానిక హెల్త్కేర్ సర్వీస్ ప్రొవైడర్లతో కూడిన నెట్వర్క్ సైతం ఉంది. విస్తృతస్థాయి అంబులేటరీ క్లీనిక్స్, ఆస్పత్రులు, స్పెషాలిటీ కేర్ సదుపాయాలు, లేబరేటరీలను రెండు విభాగాలు - హెల్త్కేర్ సేవలు మరియు డయాగ్నోస్టిక్ సేవలు ద్వారా మెడికవర్ అందిస్తుంది.

## జీసిసి హమాలీలకు ఎగుమతి, దిగుమతి రేట్లు పెంచాలి

### జనవరి 2020 నుండి ఎరియర్స్ చెల్లించాలి

### ఏఐటియూసి డిమాండ్




పాడేరు : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లై హమాలీలకు ఎగుమతి దిగుమతి, దిగుమతి కి మూడు రూపాయలకు పెంచుతూ జనవరి 2020 నుంచి అమలులోకి తీసుకు వచ్చి సివిల్ సప్లై హమాలీల అందరికీ కొత్త జీవో ప్రకారం రేట్లు అమలు చేయడం జరిగిందని వాటిని అమలు చేయాలని కోరారు. సివిల్ సప్లై హమాలీ లాగానే జీ సి.సి హమాలీలకు కూడా రేట్లు పెంచాలని, ఎరియర్స్ వర్తింపజేసేలా రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ వారిని డిమాండ్ చేస్తూ మంగళవారం పాడేరు అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం మన్మథ రావు మాట్లా డుతూ సివిల్ సప్లై హమాలీల తో సమానంగా గిరిజన ప్రాంతాల్లో కార్పొరేషన్ గిడ్డంగులు వద్ద గిరిజన ప్రాంతాల్లో ప్రజల ఆహార పదార్థాలు ఎగుమతి ,దిగుమతి చేస్తున్న హమాలీలకు కూడా కూలి రేట్లు పెరగకపోవడంతో హమాలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సివిల్ సప్లై హమాలీల రేట్ల గిరిజన కార్పొరేషన్ హమాలీల కూడా అదే రేటు అమలు చేయడం జరుగుతుంది. ఇప్పుడు ఎగుమతి దిగుమతి మరియు మండలాల్లో దిగుమతికి గిరిజన ప్రాంతంలో 28 .50 చెల్లిస్తున్నారు. పెరిగిన ధరల కనుగుణంగా రూపాయల 33 చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కరోనా సమయంలో గిరిజన ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాలకు వెళ్లి ప్రజలకు ఆహార ధాన్యాలు అందించడంలో గిరిజన కార్పొరేషన్ హమాలీల ఎంతో శ్రమపడ్డారన్నారు. గిరిజన కార్పొరేషన్ ఎం.ఎల్ ఎస్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీలు అధికారులు ఇచ్చే ఆదేశాలను పాటిస్తూ క్రమం తప్పకుండా పనులు సాగిస్తున్నారన్నారు. కావున మీరు స్పందించి సివిల్ సప్లై హమాలీలకు చెల్లించే కూలి రేట్లు జిసిసి హమాలీలకు కూడా వర్తింప చేసేలా అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేని ఎడల భార్యా ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి పండు బాబు, సీతారామ నాయుడు, చందు, వాసు ,సుబ్బారావు, అన్ని మండలాల హమాలీలు పాల్గొన్నారు.

## సమగ్ర భూసర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### విజయభాను ప్రతినిథితో పరవాడతహశీల్దార్ బి.వి.రాణి



పరవాడ : పరవాడ మండల వ్యాప్తింగా జనవరి 1తేథినుండి చేపడుతున్న సమగ్ర భూసర్వే కార్యక్రమాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసికోవాలి అని పరవాడ తహశీల్దార్ బివి రాణి తెలిపారు. మంగళవారము అమె విజయభాను ప్రతినిథితో మాట్లడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న భూములరీసర్వే కార్యక్రమానికి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షపథకంగా పేరుమారుస్తూప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసిందిఅనిఅన్నారు. భూములరీసర్వే ప్రాజెక్టుకోసము 987.46కోట్లరూపాయాలు మేర పరిపాలన అను మతుల జారీ అయ్యాయి అన్నారు.డ్రోన్సు,కార్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని రీసర్వేకోసము వినియోగిస్తారుఅనితెలిపారు. ఇదిఅత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు అని ,తు.చ తప్పకుండా సర్వే చేస్తామనీ సర్వే రాళ్ళుకూడా ప్రభుత్వమే భరిస్తుంది అని అన్నారు.సర్వే సందర్భంగా ఏమైనా విభేదాలు వస్తే పరిష్కరించడానికి రెండుసంవత్సరాలు లోపు పరిష్కారము అవుతాయి అని అన్నారు.గ్రామ సభలు నిర్వహించి ప్రజలుకు అవగాహన కల్పిస్తున్నామనీ అన్నారు.దీంట్లో బాగంగా జనవరి 1తేథినుండి నిర్వహించే సమగ్ర భూసర్వే గురించి పరవాడ గ్రామాన్ని ఎంపిక చేసిమనీ అన్నారు.మొదటి విడతుగా మండలంలోని పరవాడ,ఇ.మర్రిపాలెం, భరిణికం,స్వయంభువరం తథితర గ్రామాలును ఏంపికచేసామనీ అన్నారు. రైతులు అంతా సర్వే చేసే సమయంలో తమ పొలాలు వద్ద అందుబాటులో ఉండాలి అని అన్నారు.సర్వే సమయంలో రైతులు ఎటువంటి పాస్ పుస్తకములో తెచ్చేకోవసరము లేదుఅని తెలిపారు. రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసికోవాలి ఈ సందర్భంగా తహశీల్దార్ బివి రాణి కోరారు. ఈనెల 25వ తేథిన పరవాడ మండలములో పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు.

### రైతుల పోరాటానికి మద్దతుగా

## కిసాన్ జ్యోతి కార్యక్రమం



నాతవరం : దేశ రాజధాని డిల్లీలో రైతుల పోరాటానికి మద్దతుగా సోమవరం రాత్రి నాతవరం మండలం ఎంబి.పట్నంలో ఏపి రైతు సంఘం అద్వర్యంలో కిసాన్ జ్యోతి వెలిగించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి సాపిరెడ్డి నారాయణముర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం (బిజేపి)దేశ రైతాంగానికి, వ్యవసాయానికి నష్టం చేసే మూడు వ్యవసాయ చటాట్లను తీసుకువచ్చిందన్నారు. వీటిని రద్దు చేయాలని నేటికి 19 రోజులగా డిల్లీలో ఉద్యమిస్తుంటే కేంద్ర ప్రభుత్వం స్పందించ లేదన్నారు. ఇది కేవలం రైతుల పోరాటమే కాదు, దేశ భవిష్యత్ కోసం జరుగుతున్న పోరాటమన్నారు. కావున ఈ పోరాటానికి యావత్ ప్రజలు మద్దతుగా నిలివాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ రైతాంగ పోరాటానికి యావత్ కార్మిక లోకం అండగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి చట్టాలను రద్దు చేయాలన్నారు. లేకుంటే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం నాతవరం మండలం కార్యదర్శి పంచదార్ల నానాజీ, కొరుప్రోలు శివ, బోందలపు అర్జున్, బత్తిన నూకరాజు తదితర్లు పాల్గొన్నారు.

# మావోయిస్టులారా!.... ప్రశ్నించే గొంతును కోసేస్తారా..?

విశాఖసిటీ : ఈనెల 13న జి.మాడుగుల మండలం, నుర్మతి పంచాయతీ, వాకపల్లి గ్రామంలో అర్ధరాత్రి సమయంలో సాయుధులైన మావోయిస్టులు కొంతమంది నిరాయుధుడు, భార్యా బిడ్డలతో ఇంట్లో నిద్రిస్తున్న గెమ్మిలి కృష్ణా రావును భార్య బిడ్డలు, కన్న తల్లి ఎదుట జుట్టు పట్టుకుని ఇంట్లో నుండి బయటకు లాగుకొని వెల్లిన మావోయిస్టులను ఎందుకు నా భర్తను తీసుకు వెళుతున్నారని అడ్డగించి అడిగినందుకు ఆడ కూతురు అని కూడా చూడకుండా కొట్టి, బెదిరించి, తుపాకీతో పొడిచి అమాయక ఆదివాసీ గిరిజనుడైన గెమ్మిలి కృష్ణారావును అత్యంత పాశవికంగా, కర్కశంగా, పీక కోసి చంపడం చూస్తే మావోయిస్టుల చర్యలు ఎంత హేయంగా ఉన్నాయో మావోయిస్టులు ఎంత అనాగరికంగా ఉన్నారో సభ్యసమాజం అర్థం చేసుకోవలసి ఉంది. వాకపల్లి గ్రామం మావోయిస్టుల మాయ మాటలు నమ్మి దగాపడ్డ గ్రామం ఎందుకంటే ఆ గ్రామంలో గల అమాయక ఆదివాసి బిడ్డలను విప్లవం పేరుతో నమ్మించి, మావోయిస్టులు మూటలు మొయ్యడం కోసం, వారి పెట్టి పనులు చేయడం కోసం దళాల్లో జాయిన్ చెసుకున్నారు ఆ విదంగా పాంగి సూర్యం,పాంగి షకీలా, గెమ్మిలి దాసూరాం, పాంగి దయ దళంలో పనిచేసిన వారు, వీరిలో పాంగి సూర్యం, పాంగి షకీలా, ప్రభుత్వం వద్ద లొంగిపోగా, గెమ్మిలి దాసూరాం రాంగుడ ఎదురుకాల్పులలో, పాంగి దయ దగుడుపల్లి ఎదురుకాల్పులలో చనిపోయారు. పాంగి సీతారాం, పాంగి చింరంజీవి, గెమ్మిలి ప్రకాష్, పాంగి దాసు, గెమ్మిలి మల్లే షు పాంగి అబ్రహం, కొర్రాసత్తిబాబు వంటివారు మావోయిస్టు మిలీషియా సభ్యులుగా పనిచేసినవారు, గతంలో పోలీసులను చంపాలనే ఉద్దేశంతో బ్లా సిరులు కూడా పెట్టినవారు, బ్లాస్టిరులు చెసినవారు కూడా అలాంటి గ్రామంలో నిన్న తేదీ 13/12/20 న కృష్ణా రావును చంపడం మరో 4 గురుకు మరణ శిక్ష తప్పదని హెచ్చరించడం చూస్తే మావోయిస్టులు ఎలా వాడుకుని ఎలా మోసగిస్తారో, ఎంత నయవంచకులో అర్థమవుతుంది. మీ వ్యూహానికి,ఎత్తు గడలకు వాడుకుని ప్రజలకు ఇదేనా బహుమతి. "పాముకు పాలు పోసి పెంచిన అది కాటు వేయక మానదు". మావోయిస్టులకు ఆశ్రయమిచ్చిన వారి సహచర్యం చేసిన చంపడం మానరు. ఈ నిజాన్ని ఆదివాసీలు అందరూ గ్రహించాలి.

మావోయిస్టులు ఇన్ఫోర్మర్ ముద్రవెసి చంపిన కృష్ణారావుకు ఎటువంటి హెచ్చరికలు చేశారు? ఏ పత్రికా ప్రకటన ఎందుకు ఇవ్వలేదు ? ఏ ప్రజాకోర్టు ఎందుకు పెట్టలేదు ? కనీసం ఆయన వాదన వినిపించుకునే అవకాశం ఇవ్వరా ! మీ హక్కులు గురించి గొంతు చించుకు అరిచే మావోయిస్టులారా ఎదుటి వారి హక్కులు గుర్తుకు రావా! సమాదానం చెప్పండి మావోయిస్టు లారా ?

ఇటీవల ఏఓపి నుర్మతి వచ్చిన తరువాత వాకపల్లి గ్రామస్తులు పోలీసులకు దగ్గరవడం జరిగినది, ఇన్నాళ్ళు మావోయిస్టుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోయామని వాస్తవాలు తెలుసుకొని ముఖ్యంగా యువత అనేక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొ న్నారు మావోయిస్టులను ప్రశ్నించడం ఎదురు తిరగడం జరిగినది, దీనిని సహించలేని మావోయిస్టులు ఉద్యమం బలహీనపడి దిగజారిపోతున్న తరుణంలో నిరాశ నిస్పృహలతో ఏమి చెయ్యలో పాలుపోక, వాకపల్లి లాంటి గ్రామంలో కూడా మనకు పట్టు కోల్పోతే కష్టమని ఇలాంటి సమయాలలో కృష్ణారావు లాంటి యువకుడు ప్రశ్నివడం, ఎదురు తిరగడం సహించలేక, తట్టుకోలేక ప్రశ్నించే గొంతును నరికేసింది. కేవలం తమ మనుగడ కోసం ఇంత దారుణానికి ఒడిగట్టి ఎప్పటిలాగే ఇన్ఫార్మర్ ముద్ర వేసింది తప్ప ఇంకేమీ లేదు. మావోయిస్టులారా ఎక్కడైనా ఏదైనా ఎదురుకాల్పులు జరిగితే హక్కులు, చట్టాలు గురించి మాట్లా డుతూ నిరంతరం ప్రెస్ నోట్స్ ఇచ్చే ఆర్కె, చలపతి, అరుణ, సుధీర్, కృష్ణ లు సమాధానం చెప్పాలి. ఇంట్లో నిద్రిస్తున్న ఆదివాసి యువకుడిని అర్ధరాత్రి బందిపోటు దొంగల్లా ఇంట్లో దూరి జుట్టు పట్టుకుని క్కుని వచ్చి చంపడం ఏ సిద్ధాంతం కిందకు వస్తోంది

- 'గొంగటిలో అన్నం తింటూ వెంట్రుకలు ఉన్నాయి' అన్న పద్ధతిలో నేరాలు, ఘోరాలు, అకృత్యాలు చేస్తూ మావోయిస్టు లారా మీరా చట్టాలు న్యాయాలు, రాజ్యాంగం గురించి మాట్లా డేది బ్రతికి ఉన్న వారికి త్వరలోనే చంపుతాము అని ప్రకటించి వారికి, వారి కుటుంబానికి ఇంత క్షోభ, భయం కలుగజేసే హక్కు మీకు ఎవరిచ్చారు. చనిపోయిన కృష్ణారావు భార్య పిల్లలకు జీవితం పట్ల భరోసా ఎవరు ఇవ్వగలరు. ఆ తల్లి వేదన ఎవరు తీర్చ గలరు, ఆ పిల్లల భవిష్యత్తు ను నాశనం చేసే హక్కు మీకు ఎవరిచ్చారు. దీనికి సమాధానం చెప్పండి మావోయిస్టు లారా. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు ఏవి, మావోయిస్టులు, ఆ కుటుంబానికి, ఆ గ్రామానికి ఎం సమాధానం చెప్తారు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు అందరూ ఇలాంటి సంఘటనలను తీవ్రంగా ఖండించాలి. కాలం చెల్లిన సిద్ధాంతాలను, కంటికి కన్ను, పంటికి పన్ను అనే అనాగరిక సమాజపు పోకడలను వదలని మావోయిస్టుల చర్యలను ఖండించాలి. మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున నిరసనలు ర్యాలీలు చేసి మావోయిస్టులు మన్యాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసే వరకు వాకపల్లి గ్రామస్తులకు సంఘీభావం తెలపాలని కోరుకుంటూ...


**...డా.వి.బి.రాజ్ కమల్, డి.ఎస్.పి,**
**పాడేరు సబ్ డివిజన్, పాడేరు, విశాఖపట్నం జిల్లా.**



## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న పలకా రవి

అనకాపల్లి : కరాటీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను పలకా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ రవి అభినందించారు. తన నివాసంలో ఆయనను కలిసిన క్రీడాకారులను మరింత ఎదగాలని ప్రోత్సహించారు గడచిన 12, 13 తేదీలలో మునగపాక మండలం నాయుడు పాలెంలో జరిగిన ఐదవ రాష్ట్ర స్థాయి కరాటీ పోటీలలో పట్టణానికి చెందిన అన్నపూర్ణ కరాటీ అకాడమీకి చెందిన 75 మంది విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. వీరికి పదివేల రూపాయలు ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేసారు. అకాడమీ కోచ్ శివను అభినందించారు. ఈ పోటీలో బ్లాక్ బెల్ట్ గ్రౌండ్ చాంపియషలోస్త్రీలు విభాగంలో సిరి సౌజన్య. దివ్య. గెలుపొందారు.గ్రాండ్ ఛాంపియన్షిప్ లో పురుషుల విభాగంలో దినేష్ గెలుపొందారు. పోటీల్లో 28 మంది క్రీడాకారులుబంగారు . 30 విద్యార్థులకు సిల్వర్ విద్యార్థులకు బ్రౌన్ మెడ లో సాధించారని వారిని పలక ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా అభినందించారు. రాబోయే రోజుల్లో క్రీడల్లో పాల్గొని విజయం సాధించాలని పలకారవి అన్నారు. ఈ కార్యక్రమంలో . కోచ్ లక్ష్మణ. మణికంత. క్రీడాకారులు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా సత్యదేవుని 'మెట్లోత్సవం'







అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో మంగళవారం ధనుర్మాస ప్రారంభోత్సవం ను పురస్కరించుకుని మెట్లోత్సవం ఘనంగా జరిగింది.శ్రీ మహా విష్ణువు కు అత్యంత ప్రీతికరమైన ధనుర్మాసములో విష్ణు స్వరూపుడైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో ప్రధాన ఆలయం నుంచి మెట్ల మార్గంలో కొండ దిగువన తొలి పావంచాల వద్దకు తీసుకొచ్చారు.అనంతరం అక్కడ వైదిక బృందం చే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మెట్టు మెట్టుకు పసుపు, కుంకుమ రాసి హారతి వెలిగించి పుష్పాలతో అలంకరిస్తూ పల్లకీ పై స్వామి, అమ్మవార్లను ఊరేగింపుగా ప్రధానాలయం చివరి మెట్టు వరకు తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ రోహిత్,ఈవో త్రినాథరావు,పి ఆర్వో కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు,సిబ్బంది మరియు భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఈపీడీసీఎల్ లో జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలు



విశాఖపట్నం : జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ ఆధ్వర్యంలో ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ఆదా ప్రాముఖ్యతను వివరించుటకు, వారిలో చైతన్యం కల్గించేందుకు ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు విద్యుత్ పొదుపు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ కార్పోరేట్ కార్యాలయంలో సోమవారం ఏపీఈపీడీసీఎల్ సీఎండీ నాగలక్ష్మి సెల్వరాజన్ పొదుపు ఆవశ్యకతను వివరిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎండీ నాగలక్ష్మి సెల్వరాజన్ మాట్లాడుతూ విద్యుతను పొదుపు చేయడం ప్రతీఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యుత్ ఆదా, పొదుపు చర్యలను పాటించడం ద్వారా గృహ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ ను గణనీయంగా ఆదా చేయవచ్చునని సూచించారు. బిఇఇ స్టార్ రేటెడ్ విద్యుత్ పరికరాలను వినియోగించడం ద్వారా తక్కువ విద్యుత్ ఖర్చు అవుతుందన్నారు. కోవిడ్ నిబంధనలను అనుసరిస్తూ అవగాహన ర్యాలీలు, వెబినార్ల ద్వారా వర్క్ షాపుల్లో భావితరాలకు విద్యుత్ అందజేయడానికి విద్యుత్ పొదుపు సూచనలు మరియు సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యుత్ పొదుపు చర్యలను ప్రోత్సహించడానికి ఏపీఈపీడీసీఎల్ పరిధిలోగల ఐదు జిల్లాల్లోనూ, కార్పొరేట్ కార్యాలయం నందు ఇంధన పొదుపు విభాగాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) బి.రమేష్ ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్ (ఎనర్జీ కన్జర్వేషన్) వి.విజయ లలిత, విశాఖపట్నం సర్కిల్ సూపరింటెంట్ ఇంజనీర్ ఏ.వి.సూర్యప్రతాప్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మార్గశిరమాసోత్సవాలు



విశాఖపట్నం : మార్గశిరమాసోత్సవములు-2020-21 స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శార్వారి నామ సంవత్సర మార్గశిర పాడ్యమి మంగళవారం అనగా తేది: 15-12-2020నుండి మార్గశిర అమావాస్య బుధవారం తేది: 13-01-2021 వరకు భక్తుల కల్పవృక్షమై వెలసియున్న శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవములు ఘనంగా నిర్వహించటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కార్యనిర్వాహణా ధికారిణి యస్. జి. మాధవి తెలియజేశారు. ఇందులో భాగంగా దక్షిణ శాసన సభ్యులు వాసుపల్లి గణేశ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి మార్గశిరమాసోత్సవములు ప్రారంభించారు. వేదపారాయణ, సప్తశతీపారాయణ, లక్ష్మీ హెూమం నిర్వహించబడును. త్రికాలార్చన కార్యక్రమములు నిర్వహించబడును.

### శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్పములతో అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ

కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో తేది: 15-12-2020 మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం. 7.00 గం..ల నుండి 8.00 గం..ల వరకు నిర్వహించబడినది.

## భక్తులు కోవిడ్ -19 నిబంధనలు తప్పని సరిగా పాటించాలి

## స్లాట్ బుకింగ్‌లో దర్శనం టిక్కెట్లు పొందవలెను

### మార్గశిరమాసంలో శ్రీ అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తులకు స్లాట్ జారీ

కోవిడ్-19 నిబందనలు కారణంగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్స వములలో శ్రీ అమ్మవారి దర్శనములు నో మాస్క్-నో ఎంట్రీ, నో స్లాట్- నోఎంట్రీ పద్దతిలో నిర్వహించ బడును.

కావున భక్తులు శ్రీ అమ్మవారి దర్శనంనకు ఉచిత దర్శనంతో సహా అన్ని రకాల దర్శనములకు ముందుగా స్లాట్ బుక్ చేసుకొనవలెను. ఆలయ ప్రాతంలో ఎటువంటి దర్శన టిక్కెట్లు విక్రయింపబడవు. దర్శన స్లాట్ పొంద గోరు భక్తులు సీతారామచంద్ర స్వామి వారి టెంపుల్, అంబికటాగ్, జగదాం బ జంక్షన్ మరియు జగన్నాధ స్వామి వారి దేవస్థానం, టౌన్ కొత్త రోడ్, విశాఖపట్నం లలో అడ్వాన్స్ స్లాట్ స్లీప్ జారీ చేయుట జరుగుచున్నది ప్రారంబించబడిన దర్శన స్లాట్ నకు భక్తుల నుండి స్పందన పెరుగుచున్నది. ప్రతి రోజు ఉదయం 9.00 గం.ల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు అడ్వాన్స్ స్లాట్ స్లీప్ తీసుకొనవలెను. ఆదార్ కార్డ్ లేనిదే శ్రీ అమ్మ వారి దర్శనమునకు అనుమతించబడదు భక్తులు గమనించమనవి. ప్రొటోకాల్ దర్శనములు ఉదయం 7.00 గంటల నుండి 9.00 గంటల వరకు మాత్రమే ఇస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారిణి యస్. జి. మాధవి తెలియ జేశారు. అనంతరం ఉచిత తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారిణి యస్. జి. మాధవి. సహాయ కార్యనిర్వాహణాధికార్లు వి. రాంబాబు, పి. రామారావు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు బి. రాంబాబు, సిహెచ్.వి. రమణ, సహాయ ఇంజనీరు కె.ఎస్.ఎన్. మూర్తి, పర్యవేక్షకులు ఎస్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, పి. శ్రీనివాస్ రావు ఎ. త్రిమూర్తులు, ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్రభరత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# బీమా ప్రీమియం ప్రభుత్వం చెల్లింపు




శ్రీకాకుళం : బీమా ప్రీమియం రైతుల తరపున ప్రభుత్వం చెల్లిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. వై.యస్.ఆర్ ఉచిత పంటల బీమా కార్యక్రమంను మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ బీమా ప్రీమియం రైతుల తరపున ప్రభుత్వం చెల్లింపు చేస్తుందన్నారు. రైతులకు అండగా ఉండే ప్రభుత్వం మనది అని పేర్కొన్నారు. గతంలో అందరికీ బీమా పరిహారం అందే పరిస్థితి లేదని దానిని అధిగమించి అందరికీ ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రతి రైతుకు మంచి జరగాలని చర్యలు చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం 69.80 లక్షల మంది రైతులకు చెందిన 45.96 లక్షల హెక్టార్ల పంటను బీమా చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో నెలకొల్పిన రైతు భరోసా కేంద్రాలు వలన పూర్తి పారదర్శకత వచ్చిందని ఆయన తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు వద్ద ఇ క్రాప్ వివరాలతో సహా లబ్ధి పొందిన రైతుల జాబితా ప్రదర్శించడం జరుగుతుందని చెప్పారు.

జిల్లాలో 10 వేల మంది రైతులకు రూ.3.20 కోట్లు చెల్లింపు జరిగింది.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్, రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు, శాసన సభ్యులు కంబాల జోగులు, డిసిసిబి అధ్యక్షులు పాలవలస విక్రాంత్, మాజీ కేంద్ర మంత్రి డా.కిల్లి కృపా రాణి, జిల్లా కలెక్టర్ జె నివాస్, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, డిడి రాబర్ట్ పాల్, ఉద్యాన శాఖ ఎడి పి.ఎల్.ప్రసాద్, సిపిఓ ఎం.మోహన రావు, రైతులు సీపాన రామారావు, బుక్క కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



*డిసెంబర్ 15 వ తేదీన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భముగా బీచ్ రోడ్డు లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు. డిసెంబర్ 15 వ తేదీ అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయం లో అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి వెలిగించి, అంజలి ఘటించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్.*

# ప్రజలు పరిశుభ్రత పాటించకపోతే జరిమానా తప్పదు

## - జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన




విశాఖపట్నం : సుందరమైన విశాఖ నగరాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దే బాధ్యతా నగర ప్రజలపై ఉందని అప్పుడే మన విశాఖ నగరానికి మంచి పేరు వస్తుందని, జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన పేర్కొన్నారు. పరిశుభ్రత పాటించకుండా బహిరంగ ప్రదేశాలల్లో మలమూత్ర విసర్జన చేసేవారికి జరిమానా తప్పదని జివిఎంసి కమిషనర్ హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2021లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి చేపడుతున్న పలు పనులు పురోగతిని మంగళవారం, వి.ఎం.ఆర్.డి.ఏ. చిల్డ్రెన్ ఎరేనా థియేటర్ లో అదనపు కమిషనరు, సి.ఎం.ఓ.హెచ్., ఏ.ఎం.ఓ.హెచ్.లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్ స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులతో కూడుకొని సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షణ్ - 2021లో ఉత్తమ ర్యాంకు సాధనకు నగర ప్రజలతో పాటూ, అధికారులు, చిరు ఉద్యోగులు కూడా కృషి చేయాలన్నారు. నగరంలో బహిరంగ మల మూత్ర విసర్జన నిషేదమని, ఆరుబయట ఎవ్వరైనా మల మూత్ర విసర్జన చేస్తే అపరాధ రుసుం వసూలు చేయాలని శానిటరీ ఇన్స్ స్పెక్టర్లను, వార్డు శానిటరీ కార్యదర్శులను ఆదేశించారు. ప్రజా మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వాటికి కావలసిన పరికరాలు, బ్లీచింగు, ఫినాయల్ వంటివి అందుబాటులో ఉంచాలన్నారు. కాలువలలో చెత్త వేయరాదని, కాలువలలో చెత్త వేసిన వారికి కూడా జరిమానా విధించాలన్నారు. పెద్ద కాలువలలో పూడికలు తీసే చర్యలు చేపట్టి, ప్లాస్టిక్ వంటివి పారకుండా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, కాలువలపై చెత్త వేయరాదని బోర్డులు పెట్టాలన్నారు. ప్రతీ రోజూ వార్డు శానిటరీ కార్యదర్శులు ఉదయం 6.00గంటల నుండే వీధులను తనిఖీ చేయాలని, ఎక్కడా చెత్త లేకుండా దగ్గరుండి చెత్తను తరలించాలని ఆదేశించారు. ప్రతీ ఇంటి నుండి చెత్త నేరుగా సేకరించి, వాహనాల ద్వారా డంపింగు యార్డుకు తరలించాలన్నారు. ఇంటి నుండి సేకరించిన చెత్తను

వేయకుండా వాహనాలకు అందించే ఏర్పాట్లు చేసుకొని ఆయా ప్రాంతాలలో ఉన్న డంపర్ బిన్సు ను

తొలగించాలన్నారు. విధి నిర్వహణలో అంతరాయం ఏర్పడితే వార్డులో కొంత మంది శానిటరీ సిబ్బందిని, మినీ వాహనాన్ని రిజర్వులో ఉంచాలని సూచించారు. నిషేదిత ప్లాస్టిక్ సామగ్రిని అమ్మే వర్తకులపైన, ప్లాస్టిక్ బ్యాగులు వినియోగదారుల వద్ద నుండి ఎక్కువ మొత్తంలో జరిమానా విధించాలని ఆదేశించారు. డబ్ల్యూం క్రింద నగరం గుర్తింపునకు గాను రాబోయే స్వచ్ఛ సర్వేక్షణ్ లో దరఖాస్తు చేయబోతున్నందువలన, ఆయా అనుబంద ప్రమాణాలను అనుసరించి, ఇంటి నుండి యు.జి.డి. కనక్షనులు ఏర్పాట్లు చేయడం, సెప్టిక్ ట్యాంకులు, క్లీనింగ్ చేయడం వంటి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని నీటి సరఫరా విభాగపు పర్యవేక్షక ఇంజినీరును ఆదేశించారు. స్వచ్ఛతా యాప్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయుటకుగాను అనువుగా, ప్రజలకు అర్ధమయ్యేటట్లు పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

# ప్రతిభతో అపూర్వ అవకాశాలు

- అమెజాన్‌కు ఎంపికైన 16 మంది విజ్ఞాన్ విద్యార్థులు
- 31.5 లక్షల భారీ వేతనాలతో ఉపాధి అవకాశాలు
- అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రాయూనివర్శిటీ : ప్రతిభతో విద్యార్థులు అపూర్వ అవకాశాలను సొంతం చేసుకోవచ్చునని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో అమెజాన్ సంస్థకు భారీ వేతనంతో ఎంపికై 16 మంది విద్యార్థులను ఆయన అభినందించారు. ఒకే కళాశాల నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు 16 నుంచి 31.5 లక్షల వేతనాలతో అమెజాన్ సంస్థకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి భారీ వార్షికవేతనాలో ఉపాధిని సాధించిన విద్యార్థులు విశాఖ నగరానికి బ్రాండ్ అబాసిడర్లుగా నిలుస్తారన్నారు. తమ ప్రతిభను ప్రస్ఫుటం చేస్తూ సంస్థ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విజ్ఞాన్ విద్యా సంస్థల రెక్టార్ డాక్టర్ వి.మధుసూధన రావు మాట్లాడుతూ తొలి దశలో తమ విద్యా సంస్థల నుంచి 135 మంది విద్యార్థులు అమెజాన్, సిస్కో. ఇన్ఫోసిస్, టిసిఎస్ తదితర సంస్థలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఒకే కళాశల నుంచి అమెజాన్‌కు 16 మంది ఎంపిక కావడం విశేషమన్నారు. దేశంలో మరెక్కడా ఇంత ఎక్కువ మంది ఈ సంస్థకు ఎంపిక కాలేదన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ కళాశాల ప్రిన్సిపాల్ బి.అరుంధతి, ప్లేస్‌మెంట్స్ డీన్ డాక్టర్ కె.ఆర్ సత్యనారాయణ, శిక్షణ విభాగాధిపతి డాక్టర్ రోజీ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com